సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు



# చైతన్యరథం

e-paper



సంకలనం : తెలుగుదేశం పార్టీ

30 సెప్టెంబర్ 2022 శుక్రవారం – అమరావతి

సంపుటి : 1    సంచిక : 227

### తిరుమలలో నేడు

శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



కల్పవృక్ష వాహనం

### ఇంద్రకీలాద్రిపై నేడు

శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు



శ్రీ లలితా త్రిపురసుందరీ దేవి

గుంటూరులో వైసీపీ ముష్కరుల దుశ్చర్య

# బీసీల ఆత్మగౌరవంపై దాడి!





- బిపి మండల్ విగ్రహ దిమ్మె కూల్చివేత
- అగ్రహొద్రులైన వెనుకబడినవర్గాల నేతలు
- బిసిల ఆశాజ్యోతిపై వైసిపిమూకల దాడి దుర్మార్గం
- భగ్గుమన్న టిడిపి శ్రేణులు - నిరసనగా రోడ్డుపై బైఠాయింపు

4





# గంజాయి కేపిటల్‌గా మార్చిన జె-గ్యాంగ్!

- జగన్ రెడ్డి వచ్చాక 3 రెట్లు పెరిగిన మత్తుబానిసల ఆత్మహత్యలు
- దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడినామూలాలు ఎపిలోనే!
- దేశంలోనే గంజాయి రవాణాలో ఎపి.నెం.1
- ఎన్ సిబి తాజా నివేదకకు సిఎం ఏం సమాధానం చెబుతారు?



6

సుబాబుల్ కొనుగోళ్లలో

# పక్షపాతమేంటి?

ముఖ్యమంత్రి జగన్‌కు లోకేష్ లేఖ



5

# మహాపురుషుడి మైలురాళ్లు




## వైద్య విశ్వవిద్యాలయం

రాష్ట్రంలోని వైద్య విద్య అభివృద్ధికి ప్రత్యేక వైద్య విశ్వవిద్యాలయాన్ని 1986లో స్థాపించారు అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్ధన్

## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ



## 'సౌకర్యం' పథకం

ఆడపిల్లలలో అక్షరాస్యత పెంచడం కోసం బడికి వెళ్లే విద్యార్థినులకు 3 లక్షల సైకిళ్లు ఇచ్చి ప్రోత్సహించారు మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్


పేదలకు పట్టెడన్నం
పెట్టగలిగిన నాడే దేశానికి
నిజమైన స్వాతంత్ర్యం
#100YearsOfNTR #NTRLivesOn


బీసీ డిక్లరేషన్ హామీలు
ఏమయ్యాయి జగన్‌రెడ్డి?
తేది : 17-02-2019
స్థలం : పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు
హామీ : బీసీ కమిషన్ ఏర్పాటు
103
98% హామీల అమలు అంటే ఇదేనా?
వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో
బీసీ గర్జన
నేడు
బీసీ కమిషన్
ఊసే లేదు.
ఉన్న రిజర్వేషన్లలో కోత
మాట తప్పి బీసీల బ్యాక్ బోన్ విరిచిన జగన్‌రెడ్డి

## గుంటూరులో వైసిపి ముష్కరుల దుశ్చర్య!

# బిసిల ఆత్మగౌరవంపై దాడి!

**బిపి మండల్ విగ్రహ దిమ్మె కూల్చివేత ◆ ఆగ్రహోద్రులైన వెనుకబడినవర్గాల నేతలు**

**బిసిల ఆశాజ్యోతిపై వైసిపిమూకల దాడి దుర్మార్గం ◆ భగ్గుమన్న టిడిపి శ్రేణులు - నిరసనగా రోడ్డుపై బైఠాయింపు**

**నేడు రాష్ట్రవ్యాప్తంగా జిల్లాకేంద్రాల్లో ఆందోళనలకు పిలుపు**

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

బడుగు, బలహీనవర్గాల అణచివేతే లక్ష్యంగా జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో వైసిపి నేతలు తెగబడుతున్నారు. గుంటూరు అమరావతి రోడ్డు సెంటర్‌లో ఇటీవల మండల కమిషన్ మాజీ చైర్మన్ బిందేశ్వరప్రసాద్ మండల్ (బిపి మండల్) విగ్రహాన్ని ఏర్పాటుచేయాలని నిర్ణయించి ముందస్తుగా దిమ్మెను నిర్మించారు. అయితే బుధవారం రాత్రి వైసిపి ముష్కరమూకలు మండల్ విగ్రహం కోసం ఏర్పాటుచేసిన దిమ్మెను ధ్వంసం చేశారు. బిసిల ఆశాజ్యోతి బిపి మండల్ విగ్రహాన్ని కూల్చడం ద్వారా వైసిపి ముష్కరమూకలు బిసిలపై వారికున్న అక్కసును బహిర్గతం చేశారని తెలుగుదేశం పార్టీ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. విషయం తెలిసిన వెంటనే టిడిపి బిసి సెల్ అధ్యక్షుడు, మాజీమంత్రి కొల్లు రవీంద్ర, గుంటూరు పార్లమెంటు టిడిపి అధ్యక్షుడు తెనాలి శ్రావణ్‌కుమార్ నేతృత్వంలో పార్టీనేతలు సంఘటన స్థలానికి చేరుకొని నల్లజెండాలతో నిరసన వ్యక్తంచేస్తూ రోడ్డుపై బైఠాయించారు. ధ్వంసంచేసిన దిమ్మెప్రాంతంలో బిపి మండల్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. బీసీల అభ్యున్నతి కోసం అహర్నిశల శ్రమించిన యోధుడు బిపి మండల్ విగ్రహం విషయలో రాక్షసంగా ప్రవర్తించిన ఈ ప్రభుత్వం సిగ్గుపడాలని ఆగ్రహం వ్యక్తంచేశారు. బీసీల ఆత్మగౌరవాన్ని కించపరిచిన సీఎం డౌన్ డౌన్, జై బీసీ, జోహార్ బిపి మండల్, బీసీల ఐక్యత వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు.



### బిసిల అణచివేత చర్యలకు పాల్పడుతున్న ప్రభుత్వం

ఈ సందర్భంగా మాజీ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ బిసి రిజర్వేషన్‌కు ఆద్యుడైన బిసి కమిషన్ మాజీ చైర్మన్ బిపి మండల్ విగ్రహం ఏర్పాటు చేయాలని భావిస్తే ధ్వంసంచేయడం దారుణమన్నారు. బిసిల కోసం జీవితమంతా త్యాగం చేసిన గొప్ప వ్యక్తి విగ్రహాన్ని ఏర్పాటుచేయాలనుకుంటే ఈ ప్రభుత్వం కండకావరంతో కూల్చివేసిందని దుయ్యబట్టారు. బిపి మండల్ విగ్రహం శంకుస్థాపన కార్యక్రమానికి ఆయన మనవడు సూరజ్ మండల్, వైసిపికి చెందిన ప్రజా ప్రతినిధులు జంగా కృష్ణమూర్తి, మేకతోటి సుచరిత, డొక్కా మాణిక్యవరప్రసాద్ హాజరయ్యారని తెలిపారు. బడుగు, బలహీనవర్గాలకు చెందిన ఒక జాతీయ నేతకు ఈ ప్రభుత్వం ఇచ్చే విలువ ఇదేనా అని ప్రశ్నించారు. తక్షణమే అక్కడ అన్నిఅనుమతులతో ప్రభుత్వమే విగ్రహం ఏర్పాటుచేయాలని, లేకపోతే ఆ పని తామే చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి బిసిలను ఓటుబ్యాంకుగా ఉపయోగించుకొని అధికారంలోకి వచ్చాక అన్నివిధాలుగా అణగదొక్కుతున్నారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకివచ్చిన గత 40నెలల్లో బిసిలపై దాడులు చేస్తున్నారు. బిసి సంక్షేమ కార్యక్రమాలు నిలివేశారు, వెనుకవర్గాల అణచివేత చర్యలకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. మండల్ విగ్రహ ఫౌండేషన్ ధ్వంసానికి నిరసనగా శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాకేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో గుంటూరు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు తెనాలి శ్రావణ్‌కుమార్, టిడిపి బీసీసెల్ రాష్ట్ర నాయకులు వీరంకి గురుమూర్తి, తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లె ఈశ్వరరావు వడ్డెర, గుంటూరు పార్లమెంటు బీసీ విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాసరావు, విజయవాడ పార్లమెంట్ బీసీ విభాగం అధ్యక్షులు కాకు మల్లికార్జున యాదవ్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిట్టాబత్తిన చిట్టిబాబు, గుంటూరు అర్బన్ అధ్యక్షులు డేగల ప్రభాకర్, రాష్ట్ర నాయకులు మన్నవ మోహనకృష్ణ, బీసీ నాయకులు నిమ్మల శేషయ్య, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి ఆరాధ్యుల వెంకటరమణ, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు మారం కిషోర్, జిల్లా బీసీ సెల్ ప్రధానకార్యదర్శి చిన్న కొండలరావు, జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి రాచకొండ లక్ష్మయ్య, జిల్లా కార్యదర్శి వంగర ఏడు కొండలు, బిసి నాయకులు గట్టి శ్రీనివాస్, కారంపూడి అంకమ్మరావు, కొండేపి శేఖర్, ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్దఎత్తున పాల్గొన్నారు.



# సుబాబుల్ కొనుగోళ్లలో పక్షపాతమేంటి?

## వివక్ష చూపినవారిపై కఠినచర్యలు తీసుకోండి ◆ ముఖ్యమంత్రి జగన్‌కు లోకేష్ లేఖ

అమరావతి: సుబాబుల్ పంట కొనుగోళ్లలో రైతుల కులం, ప్రాంతం, పార్టీలు చూస్తూ పక్షపాతం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి జగన్‌కు ఆయన ఒక లేఖ రాస్తూ వివక్ష లేకుండా రైతులు పండించిన పంటనంతా కొనుగోలు చేయాలని కోరారు. లోకేష్ ముఖ్యమంత్రికి రాసిన లేఖ సారాంశం ఇలా ఉంది. రాష్ట్రంలో రైతులు తాము పండించిన పంట ఉత్పత్తులను మద్దతు ధరకు విక్రయించుకునేందుకు అనేక కష్టాలు పడుతున్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను సొమ్ము చేసుకోవాలంటే అధికార పార్టీకి చెందిన వారికే విక్రయించాలనే నూతన సంస్కృతి రాష్ట్రంలో రావడం దురదృష్టకరం. అసలే మద్దతు ధర లేక రైతులు నష్టపోతుండగా, వచ్చిన పంటను విక్రయించాలంటే.. అధికార పార్టీ నేతలకో, లేక వారి సూచించిన దళారులకే అమ్మాలని హుకుం జారీ చేయడం అన్నదాతల దయనీయ పరిస్థితికి అద్దం పడుతోంది. ఒకవేళ అధికారపార్టీ సిఫార్సులతో దళారులకు విక్రయించినా ధరలో కోత పెడుతున్నారు. తమ ఆదేశాలు ధిక్కరించి ఇతరులు ఆ పంటను తరలించే లారీలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారు. అధికారమున్న దళారులకే పంట కొనే హక్కు ఉందంటూ పోలీసులు సైతం వారికి వంత పాడటం దుర్మార్గం.



### మూడున్నరేళ్లుగా నష్టాల్లో రైతులు

మూడున్నరేళ్లుగా గిట్టుబాటు ధరలేక సుబాబుల్ రైతులు తీవ్ర నష్టాల్లో ఉన్నారు. పేపర్ తయారీ పరిశ్రమలు నామమాత్రంగానే సుబాబుల్ కర్ర కొన్నాయి. దీంతో పంట విక్రయించుకునేందుకు నిరీక్షిస్తున్నారు. గత కొద్ది రోజులుగా పరిశ్రమలు సుబాబుల్ కర్ర కొనేందుకు ఆసక్తి చూపిస్తున్నాయి. అయితే రైతులు తాము పండించిన పంటను మద్దతు ధరకు, తమకు నచ్చిన వారికి విక్రయించుకోవాలనే వారి ఆశలు అడియాశలు అవుతున్నాయి.

అధికార పార్టీ నేతలకు, లేదా వారి సూచించిన దళారులకే పంట అమ్మాలనే బెదిరింపులతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. గత ఎన్నికల్లో అధికార పార్టీకి ఓటువేయని వారి పంటను కొనబోమని చెప్పడం ఎంతవరకు సమంజ సం? తమ పంటను విక్రయించేందుకు గుంటూరు జిల్లా చిలకలూరిపేట పోలీస్ స్టేషన్ లో రైతులు పడి గాపులు కాయడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోం ది. రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను ఎక్కడైనా విక్రయించుకునే హక్కు ఉంది. సుబాబుల్ పంట కొనుగోలు విషయంలో రాజకీయ జోక్యాన్ని నివారిం చాల్సిన అవసరం ఉంది. రైతుల కులం, ప్రాంతం, పార్టీలు చూసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. వివక్ష లేకుండా రైతులందరి పంటను కొనుగోలు చేయాలి. పోలీసుల బెదిరింపులను నియంత్రించాలి. కష్టాల్లో ఉన్న రైతులకు అండగా నిలవాలని లోకేష్ సిఎంకు రాసిన లేఖలో విజ్ఞప్తిచేశారు.

## సీనియర్ జర్నలిస్ట్ గోపాల్‌రెడ్డి మృతికి చంద్రబాబు సంతాపం

అమరావతి: తిరుపతి సీనియర్ జర్నలిస్ట్, తనకు ఆప్తులు మబ్బు గోపాల్‌రెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంపై టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తిరుమల బ్రహ్మోత్సవాల కవరేజికి వెళ్ళిన గోపా ల్‌రెడ్డి కనుమ రోడ్డులో జరిగిన ప్రమాదంలో చనిపోవడం బాధాకరం అన్నారు. ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై నిత్యం ప్రభుత్వాన్ని, నాయకులను ప్రశ్నించే కలం యోధుడు గోపాల్ రెడ్డి మరణం తిరుపతి జర్నలిస్ట్ వర్గానికి తీరని లోటని పేర్కొ న్నరు. వృత్తి నిబద్ధతతో నిఖార్సైన జర్నలిస్ట్‌గా పేరు తెచ్చుకున్న గోపాల్‌రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



గోపాల్‌రెడ్డి

### తుదిశ్వాస వరకు జర్నలిస్టుగా కృషిచేసిన గోపాల్‌రెడ్డి: లోకేష్

తిరుపతిలో సీనియర్ పాత్రికేయులు గోపాల్‌రెడ్డి మరణం పట్ల టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సంతా పం వ్యక్తం చేశారు. చివరి శ్వాస వరకూ విలువలతో కూడిన జర్నలిజం కోసం కృషి చేసిన వ్యక్తి గోపాల్‌రెడ్డి అని కొనియా డారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని దేవుడ్ని ప్రార్థిం చారు. వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రభుత్వం వారి కుటుంబాన్ని ఆదుకోవాలని లోకేష్ కోరారు.

## మండల్ విగ్రహదిమ్మె కూల్చివేత అరాచకానికి పరాకాష్ట

**బీసీలంతా ఏకమై జగన్ అహంకారానికి సమాధి కట్టాలి**

**టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపు**

అమరావతి: బడుగు బలహీన వర్గాల అభ్యుదయ రథసారథి, బీసీ రిజర్వేషన్ల పితామహుడు బి.పి.మండల్ విగ్రహ ఏర్పాటుకు ఉద్దేశించిన దిమ్మెను గుంటూరు నగరపాలక సిబ్బంది కూల్చివేయడం అత్యంత దుర్మార్గమైన చర్యగా తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. మాజీ హోం మంత్రి, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో పాటు బీహార్ నుంచి వచ్చిన మాజీ ముఖ్యమంత్రి మనవడు ఎంతో గొప్పగా గౌరవ సూచకంగా ఏర్పాటు చేసుకున్న విగ్రహ దిమ్మెను కూల్చివేయడం జగన్‌రెడ్డి దుర్మార్గానికి పరాకాష్ట అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల ఆశలను కూల్చి వేయడం ఎన్నటికీ సాధ్యం కాదని జగన్‌రెడ్డి గుర్తుపెట్టుకోవాలని హితవు పలికారు. అధికార పక్షంలో ఉండి కూడా బీసీ వర్గాలపై జరిగే దాడులను నిరసించి ప్రభుత్వానికి మండల్ చుక్కలు చూపించారన్నారు.మైనార్టీలు, దళితులపై పోలీసు లు చేస్తున్న అరాచకాలను ఎదిరించిన బడుగుల బాంధవుడు ఆయన అని కొనియాడారు. ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి నిర్ణయాన్ని ఎదురించి బడు గుల కోసం పోరాడిన ధీశాలి మండల్ అన్నారు. పౌర హక్కుల కమిషన్ చైర్మన్‌గా ప్రభుత్వ విద్యా సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించేందుకు అండగా నిలిచినట్లు తెలిపారు.



దేశంలో 52శాతానికి పైగా బీసీ జనాభా ఉన్నప్పటికీ విద్య, ఉద్యోగ అవకాశాల్లో సమాన వాటా ఇచ్చినప్పుడే సామాజిక సమానత్వం సాధ్యమవుతుందని ఎలుగెత్తి చాటినవ్యక్తి మండల్ అన్నారు. శాస్త్రీయంగా న్యాయస్థానాల్లో బీసీ రిజర్వేషన్లు వీగిపోకుండా నివేదిక తయారు చేసి అందించిన మహనీయుడని పేర్కొన్నారు. అంతటి మహోన్నతమైన వ్యక్తిత్వం, సమాజం పట్ల, బడుగు బలహీన వర్గాలఅభ్యున్నతికి బాటలు వేసిన మండల్ విగ్రహ దిమ్మెను కూల్చివేసి బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలను జగన్‌రెడ్డి అవ మానించారని మండిపడ్డారు. కనీస సమాచారం కూడా ఇవ్వకుండా విగ్రహ దిమ్మెను కూల్చాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. బీసీలను ఉద్ధరించానని చెప్పుకుంటూ బీసీ వర్గాలు దేవుడిగా భావించే మండల్ విగ్రహ ఏర్పాటును అడ్డుకోవడం కుట్ర కాదా అని అడిగారు. జగన్ రెడ్డి చేస్తున్న నీతి మాలిన, బడుగు బలహీన వర్గాల వ్యతిరేక చర్యలు త్వరలోనే ఆయన అధికారానికి సమాధి కట్టబోతున్నాయని అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

# ఎపిని గంజాయి కేపిటల్‌గా మార్చిన జె-గ్యాంగ్!

- జగన్ రెడ్డి వచ్చాక 3 రెట్లు పెరిగిన మత్తుబానిసల ఆత్మహత్యలు
- దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడినా మూలాలు ఎపిలోనే!
- దేశంలోనే గంజాయి రవాణాలో ఎపి.నెం.1
- ఎన్ సిబి తాజా నివేదకకు సిఎం ఏం సమాధానం చెబుతారు?

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

ఒకప్పుడు అన్నపూర్ణగా పేరొందిన ఆంధ్రప్రదేశ్‌ను గత 40నెలల్లో జె-గ్యాంగ్ ధనదాహంతో గంజాయి ప్రదేశ్‌గా మార్చేసింది. యావత్ భారత్‌కే గాకుండా విదేశాలకు సైతం బియ్యం ఎగుమతుల్లో అగ్రగామిగా పేరొందిన ఆంధ్రప్రదేశ్ జగన్‌రెడ్డి పాలన పుణ్యమా అని గంజాయికి నిలయంగా మార్చేశారు. గంజాయి అక్రమ రవాణాలో ఏపీ మొదటిస్థానంలో ఉందని, ఏపీలో దొరికినంత గంజాయి దేశంలో మరే ఇతర రాష్ట్రంలో దొరకలేదని నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్సీబీ) నివేదిక 2021 తాజాగా వెల్లడించింది.

టీడీపీ హయాంలో ఈజ్ ఆఫ్ డూయింగ్, ఎన్ఆర్ ఈజీఎస్ పనుల్లో ఏపీ నెం 1 స్థానంలో ఉంటే నేడు గంజాయి అక్రమ రవాణాలో మొదటి స్థానంలో నిలిచింది. ఎ1 జగన్‌రెడ్డి డైరక్షన్‌లో ఎ2 విజయసాయి రెడ్డి విశాఖ మన్యంలో గంజాయి పంటను కుటీరపరిశ్రమగా మార్చేశారు. దీనికి నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర గణేష్ లాంటి తొత్తులను పెట్టుకొని విచ్చలవిడిగా గంజాయిని పొరుగురాష్ట్రాలకు, పొరుగుదేశాల ఓకు తరలించి వేలకోట్లరూపాయలు పోగేసుకున్నారు. ఎన్‌సిబి నివేదిక ప్రకారం 2021లో దేశ వ్యాప్తంగా 7,49,761కిలోల గంజాయి పట్టుబడితే అందులో 2,00,588 కిలోలు మన రాష్ట్రంలోనే పట్టుబడింది. దేశంలో పట్టుబడ్డగంజాయిలో సగం(50శాతం) ఏపీ, ఒడిషా రాష్ట్రాల్లోనే పట్టుబడింది. రాష్ట్రంలో నెలకొన్న ఈ పరిస్థితికి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి, ఆయన ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాల్సిఉంది. పట్టుబడ్డ గంజాయి కేజీలు 2,00,588కిలోల గంజాయి విలువ 600 కోట్లు. ఇక పట్టుబడకుండా అక్రమ రవాణా జరుగుతున్న గంజాయి విలువ 20రెట్లకు పైగా ఉంది.


రూ. 8వేల కోట్ల గంజాయి

- విశాఖ మన్యంలో 15 వేల ఎకరాల్లో పంట
- అంతర్జాతీయ మార్కెట్లో రూ.25 వేల కోట్లపైమాటే
- తమిళనాడు, మహారాష్ట్ర, కేరళ ముత్తు ముఠాలది కీలకపాత్ర
- రాష్ట్రంలోని పలు ప్రాంతాలవారూ పాగా

ఈనాడు - అమరావతి

ఎక్కడెక్కడికి వెళుతుందంటే..

ఎక్కడ దొరికినా.. మూలాలు ఏపీలోనే!

దేశంలో ఏ ప్రాంతంలో గంజాయి దొరికినా దాని మూలాలు ఆంధ్రప్రదేశ్‌లోనే ఉంటున్నాయి.

## గంజాయిపై టిడిపి రాజీలేని పోరు

తెలుగుదేశంపార్టీ గతఏడాది అక్టోబర్ నెలలో యువ ఓతజీవితాలను నిర్వీర్యం చేస్తున్న గంజాయిపై పోరుకు పిలుపునిచ్చింది. గంజాయిసాగులో వైసిపి నేతల పాత్రపై ఆధారాలతో సహా టిడిపి బయట పెట్టింది. ఈ పరిణామాలను తట్టుకోలేని వైసిపి రౌడీ మూకలు సంవత్సరం క్రితం గత ఏడాది అక్టోబర్ 19వతేదీన మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయంపై దాడికి దిగారు. అయినప్పటికీ ఏ మాత్రం వెనక్కి తగ్గకుండా టిడిపి అధినేత చంద్రబాబునాయుడు నేతృత్వంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు గంజాయి, మత్తుపదార్థాల వ్యవహారాన్ని డిల్లీ వరకు తీసుకెళ్లారు. దీనిపై సీరియస్ అయిన కేంద్ర దర్యాప్తు సంస్థలు రంగంలోకి దిగడంతో తమ బండారం బయటపడుతుందని భయపడిన వైసిపి ప్రభుత్వం తూర్పుగోదావరి, విశాఖ ఏజన్సీలో ఎస్ఇబి దాడులు నిర్వహించి పదోవంతు లోపు పంటను ధ్వంసం చేసి పెద్దఎత్తున పత్రికల్లో ఫోటోలు వేసుకుని జనాన్ని నమ్మించే ప్రయత్నం చేశారు. అయితే రోజుకూ వేల టన్నుల్లో గంజాయి రాష్ట్రం నుంచి రవాణా జరుగుతంటే కేవలం 1775 కేసులు మాత్రమే నమోదయ్యాయంటే గంజాయి మాఫియాకు వైసీపీ పెద్దలు ఏ విధంగా సహకరిస్తున్నారో స్పష్టమవుతోంది.

## ఎపిని మాదకద్రవ్యాలకు అడ్డాగా మార్చి జె-గ్యాంగ్

జగన్ రెడ్డి నేతృత్వంలో వైసీపీ నేతలు తన అక్రమ సంపాదన కోసం రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ మాఫియాలను పెంచిపోషిస్తూ యువశక్తిని నిర్వీర్యం చేయడానికి సైతం వెనకాడలేదు. గత ఏడాది సెప్టెంబర్‌లో గుజరాత్ లోని ముంద్రా పోర్టులో పట్టుబడిన 21వేల కోట్లరూపాయల హెరాయిన్ మూలాలు ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడలో ఆషీట్రేడింగ్ కంపెనీ పేరుతో ఉండటం గమనార్హం. రాష్ట్రంలో డ్రగ్స్ వినియోగానికి ప్రధానకారణం నిరుద్యోగ సమస్య. ఉద్యోగం, ఉపాధి లేని నిరుద్యోగులు భవిష్యత్ పై నిరాశ, నిస్పృహలకు లోనై మత్తు పధార్థాలకు బానిసలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.

## 3రెట్లు పెరిగిన మత్తుబానిసల ఆత్మహత్యలు

తాజాగా విడుదలైన ఎన్‌సిఆర్‌బి నివేదికవిస్మయం గొలిపే పచ్చినిజాలు బయల్పడ్డాయి. 2018లో మత్తు పదార్థాల కారణంగా 196మంది చనిపోతే ఈ సంఖ్య జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక దాదాపు మూడురెట్లు పెరిగింది. 2020లో 385మంది యువత మాదకద్రవ్యాల కారణంగా మృతిచెందగా, 2021లో 571మంది ఆత్మహత్యలు చేసుకున్నట్లు ఎన్సీఆర్బీ నివేదిక వెల్లడించింది. దీనికి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అండ్ కో ఏమనిసమాధానం చెబుతారు?వైసీపీ అధికారంలోకివచ్చాక ఏపీ గంజాయిడెన్‌గా మారిందన్నది వాస్తవం. విశాఖ,తూ.గో ఏజెన్సీ ఏరియాల్లో విజయసాయి రెడ్డి, స్థానిక వైసీపీ నేతల ఆధ్వర్యంలో సుమారు 25 వేల ఎకరాల్లో గంజాయి సాగవుతోంది. టీడీపీ హయాంలో ఉత్తరాంధ్రను పారిశ్రామిక హబ్‌గా అభివృద్ధిచేస్తే నేడు గంజాయి డెన్‌గా అభివృద్ధి చేశారు.

## ఎపి నుంచి 14రాష్ట్రాలకు గంజాయి సరఫరా

మన రాష్ట్రం నుంచే దేశం మొత్తానికి గంజాయి సరఫరా అవుతోందని సరిహద్దు రాష్ట్రాలు ఇప్పటికే పలు సందర్భాల్లో స్పష్టంచేశాయి. దేశంలోని 14 రాష్ట్రాలకు ఎపి నుంచే గంజాయి సరఫరా అవుతోంది. ఉత్తర ప్రదేశ్, ఢిల్లీ, పంజాబ్, బెంగుళూరు, కేరళ సహా పలు ప్రాంతాల్లో పట్టుబడిన గంజాయి మూలాలు ఏపీనే ఉన్నట్లు అక్కడి పోలీసులు గుర్తించారు. చివరకు విశాఖ ఏజన్సీలో గంజాయి మాఫియా ఎంతగా బరితెగించిందంటే ఏకంగా అమెజాన్ ద్వారా డోర్ డెలివరీ చేసేస్థాయికి చేరింది. ఒక్క గంజాయే కాదు, ? హెరాయిన్, కొకైన్, గంజాయి వంటి భయంకర మత్తు పదార్థాల మాఫియాలు కూడా జగన్మోహన్ రెడ్డి ఏలుబడిలో రాష్ట్రంలో విచ్చలవిడిగా చెలరేగిపోతున్నాయి. కొద్దిరోజుల క్రితం బెంగుళూరులో కస్టమ్స్ అధికారులు ఓ పార్సిల్ ను పరిశీలించగా 4.49 కిలోల ఎఫిడ్రిన్ అనే మత్తు పధార్థం దొరికింది. ఇది విజయవాడ భారతీ నగర్ లోని కొరియర్ సంస్థ నుంచి ఆస్ట్రేలియాకు వెళ్తున్నట్టు గుర్తించారు. ప్రతి రోజు ఎక్కడో చోట ఇతర రాష్ట్రాల్లో, విధేశాల్లో పట్టుబడ్డ గంజాయి ఏపీ నుంచే వెళ్తున్నట్టు అక్కడి పోలీసు అధికారులు చెబుతున్నారు. టీడీపీ హయాంలో రాష్ట్రంలో గంజాయిపై ఉక్కుపాదం మోపగా...నేడు రాష్ట్రాన్ని గంజాయి, డ్రగ్స్, నకిలీ మద్యం మాఫియాలకు అడ్డాగా మార్చి ప్రజలజీవితాలతో చెలగాటమాడుతున్నారు. విజ్ఞులైన ఆంధ్రప్రదేశ్ లోని యువత ముఖ్యమంత్రి ధనదాహంతో పెంచిపోషిస్తున్న మత్తుపదార్థాల మాఫియాపై చైతన్యవంతులు కావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఒక ఇంటికి అందితే పది ఇళ్లకు అందని సంక్షేమ పథకాలు

## వైసీపీ నేతలపై చేటలు, చీపుర్లతో దాడి చేస్తారు జాగ్రత్త! ● గ్రామాల్లో తిరగని ఎమ్మెల్యేలు జగన్‌తో కలిపి 28 మంది

### టిడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాసులురెడ్డి

**అమరావతి:** రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ఒక ఇంటికి అందితే పది ఇళ్లకు అందడంలేదని తెలుగు దేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాసులురెడ్డి చెప్పారు. 'గడపగడపకు' కార్యక్రమం లో వైసీపీ నేతలపై చెప్పులు, చీపుర్లతో వెంటపడే పరిస్థితి ఏర్పడిందన్నారు. మంగళగిరిలోని తెలుగు దేశంపార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథం గా... 175 సీట్లు గెలుస్తామని జగన్‌రెడ్డి వాళ్ల ఎంపీలు, ఎమ్మెల్యేలతో సమావేశం పెట్టి పిట్ట కథ చెప్పారు. ఏం చేశారని ప్రజలు ఓట్లు వేస్తారు? 175 సీట్లు ఏ విధంగా గెలుస్తారు? 27 మంది ఎమ్మెల్యేలు గ్రామాల్లో తిరగలేదని తెలిపారు. జగన్‌తో కలిపి 28 మంది అవుతారు. పులివెందులలో జగన్ ఏ రోజూ గడప గడపకు ప్రభుత్వం అని ప్రజల్లో తిరగలేదు. ఏనాడూ ప్రజల ఇబ్బందులు తెలుసుకొనే ప్రయత్నం చేయలేదు. పరదాలు, బారికెడ్ల చాటున, పోలీసుల మాటున జగన్ తిరిగారు. సొంత నియోజకవర్గం పులివెందులలోని వేంపల్లి, వేముల మండల కేంద్రా ల్లో పోలీసుల వలయంలో కార్యక్రమాలు, రిబ్బన్ కటింగ్‌లు చేశారు.

#### జగన్ వచ్చిన తరువాత పెరిగిన అరాచకాలు, కూల్చివేతలు

జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అరాచకాలు, అక్రమాలు, కూల్చివేతలు, ప్రశ్నించిన వారిపై కేసులు అధికమయ్యాయి. సొంత జిల్లాలోని అన్నమయ్య ప్రాజెక్ట్ వద్ద ఇసుక దోపిడి వల్ల గేటు కొట్టుకుపోతే నిర్వాసితులను ఆదుకోలేదు. ఆ ప్రాజెక్ట్ గేటు మళ్లీ అమర్చాలన్న ఆలోచన కూడా చేయడం లేదు. రాయలసీమలో ఒక్క సాగునీటి ప్రాజెక్టుని కూడా పూర్తి చేయలేదు. సముద్రంలోకి వేలాది టీఎంసీల నీరు వృధాగా పోతోంది.



#### ఎంతమంది మెడలు వంచారు?

25 మంది ఎంపీలను గెలిపిస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా సాధిస్తామని మూడున్నరేళ్లుగా ఎంత మంది మెడలు వంచారో చెప్పాలి. ప్రభుత్వం కేంద్రంనుంచి ఏం సాధించారు? జగన్ రెడ్డి తన వ్యక్తిగత కేసులకు భయపడి కేంద్రానికి 'జీ హుజూర్' అంటున్నారు. మిగిలిన ఈ ఒకటిన్నర సంవత్సర కాలంలోనైనా ప్రత్యేక హోదాను సాధిస్తారా? ప్రత్యేక హోదా ఇవ్వకుంటే కేంద్రానికి మద్దతు పలకం అని ధైర్యంగా చెప్పగలరా? మీ సొంత నియోజకవర్గం పులివెందులలో ఆర్టీసి బస్టాండ్ లేక ప్రజలు ఎండ, వానకి ఇబ్బందులు పడుతున్నారు. మీ సొంత నియోజకవర్గాన్ని పట్టించుకోవడంలేదు. మీ నియోజకవర్గ కేంద్రంలో బస్టాండ్ నిర్మించలేని మీరు ఎమ్మెల్యేలను వేలెత్తి చూపించడం హాస్యాస్పదం. కడపలో 40 ఏళ్ళుగా ఏకఛత్రాధిపత్యం వహిస్తున్న మీరు, మీ కుటుంబం నేడు పులివెందులలో గెలవలేని పరిస్థితి తీసుకొచ్చారు. కడప పార్లమెంటు అని చెప్పుకునే మీరు అక్కడ స్టీల్ ప్లాంటుకు సంబంధించి మూడున్నరేళ్లలో ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు. 3 కోట్ల రూపాయలతో కాంపౌండు వాల్ నిర్మిస్తే ఇంతవరకు కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వలేదు. జగన్ కు కడప స్టీల్ ఫ్యాక్టరీపై ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమౌతోంది.

## వేల కోట్ల అప్పుల్లో రాష్ట్రం

రాష్ట్రం వేల కోట్లు అప్పుల్లో ఉంది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికి రూ.49,500 కోట్ల అప్పు లు చేశారు. చేసిన అప్పుల వడ్డీల కోసం యూని వర్సిటీలలోని డిపాజిట్లని తీసుకుంటున్నారు. దొంగ లెక్కలు చూపి అప్పుల మీద అప్పులు తీసుకొచ్చి రాష్ట్రాన్ని 30 ఏళ్ళు వెనక్కి తీసుకెళ్లారు. ప్రతి మంగ ళ వారం ఆర్బీఐకి వెళ్ళి అప్పులు తెచ్చి ఉద్యోగు లకు జీతాలు చెల్లిస్తున్న పరిస్థితి. సంక్షేమ పథకాల ద్వారా ప్రజలను ఆదుకుం టున్నామని ప్రగల్భాలు పలుకుతున్నారు. ఒక ఇంటికి ఇస్తే పది ఇళ్ళకి సంక్షేమ పథకాలు అందకుండా చేస్తున్నారు. ప్రజ లను మీరు, మీ నాయకులు పెట్టిన ఇబ్బందులకు నేడు గడపగడపకి అని తిరుగుతున్న మీ వాళ్లు మీద చెప్పులు, చీపుర్లు పట్టుకొని వెంటపడే పరిస్థితికి తెచ్చారు. గడప గడపకి అని తిరుగుతున్న నాయ కులపై ఇంతవరకు మీరేంచేశారు అని ప్రతి చోట ప్రశ్నిస్తున్నారు. తీవ్ర ప్రజావ్యతిరేకతను ఎదు ర్కొం టున్నారు.కనీసం రోడ్ల గుంతలను పూడ్చలేని దుస్థితి లో రాష్ట్ర ప్రభుత్వం ఉంది.

మూడు రాజధానులు అని రాష్ట్రాన్ని మూడు ముక్కలు చేసే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలను అయోమయానికి గురి చేస్తు న్నారు. అమరావతి రాజధానిగా ఉండాలి అని రాష్ట్ర ప్రజలందరూ కోరుకుంటున్నారు. రైతులు పాదయాత్ర చేస్తుంటే అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారు. జగన్‌రెడ్డి పాదయాత్ర చేసినప్పుడు మీలానే చంద్రబాబు అడ్డంకులు సృష్టించివుంటే సీఎం అయ్యేవారా? రైతుల పాదయాత్రను ఆపాలనుకుంటే ఆపగలం అని బొత్స సత్యనారాయణ మాట్లాడటం అవివేకం. నిజంగా ధైర్యం ఉంటే ఆపి చూడండి ప్రజలే బుద్ధి చెబుతారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రం లో ఇతర రాజకీయ పార్టీలు అమరావతి రాజధానికే మద్దతు తెలుపుతున్నాయి. తాడేపల్లి ప్యాలెస్‌ను ఖనిజం అక్రమరవాణాకు కేంద్రంగా చేసి లెక్కలు పంచుకుంటున్నారు. పరిపాలన గాలికి వదిలేశారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తు న్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం బాగుపడుతుందనే ఉద్దేశంలో ప్రజలున్నారు.

#### వైసీపీకి 150 స్థానాల్లో ఓటమి: ఐప్యాక్ సర్వేలో వెల్లడి

వైసీపీ 150సీట్లలో ఓడిపోతుందని ఐప్యాక్‌సంస్థ సర్వేలో తేలినట్లు ప్రజలు మాట్లాడుకుంటున్నారు. దాన్ని కప్పిపుచ్చుకునేందుకే 27 మంది ఎమ్మెల్యేలు ప్రజల ముందు తిరగడం లేదని, మారుస్తామని కొత్త నాటకానికి తెరలేపారు. 127సీట్లలో సర్వే రిపోర్టు బ్యాడ్‌గా వచ్చింది. జగన్‌రెడ్డి ఒకటి తీసి 27చెబుతు న్నారు. మాజీ మంత్రులు, శాసనసభ్యులు వచ్చే ఎన్ని కలలో పోటీ చేయను అని చెబుతున్నా వాళ్ళని బల వంత పెట్టి మీరే పోటీ చేయమని జగన్ అంటున్నారు. ఐప్యాక్ సంస్థ ఇచ్చే సర్వేని బట్టి, ప్రజలలో ఉన్న వ్యతిరేకతను చూసి వైసీపీ నాయకులలో భయం మొదలైంది. పోటీ చేయడానికి వెనకాడుతున్నారు.

#### టీడీపీలో ఒక సీటుకు వంద మంది పోటీ

టీడీపీలో టిక్కెట్ల కోసం ఒక సీటుకు వంద మంది పోటీపడుతున్న పరిస్థితి. ప్రజలు టీడీపీ పట్ల ఎంత విశ్వాసంతో ఉన్నారో అర్థమౌతోంది. అందరూ చంద్ర బాబు మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నా రు.సర్వేలు చెబుతున్న వాస్తవాలతో వైసీపీ నాయకుల్లో పెరిగిన అభద్రతా భావం,భయాందోళన జగన్ మాట ల్లో ప్రస్ఫుటమౌతోంది. తాడేపల్లి ప్యాలెస్ నుంచి జగ న్‌రెడ్డి ఒక్కరోజైనా బయటికి వచ్చారా? ప్రజల మధ్య తిరిగారా? ఒకవేళ ఆ ప్యాలెస్ నుంచి బయటకు వచ్చి నా విమానాలు ఎక్కి హైదరాబాద్ వెళ్లి తిరిగి తాడే పల్లికి వస్తారు. తాడేపల్లి ప్యాలెస్‌లో జగన్ నాన్ లోకల్, హైదరాబాద్‌లో లోకల్. అటువంటి మీరు చంద్రబాబు గురించి లోకల్, నాన్‌లోకల్ అని మాట్లా డతారు. తాడేపల్లి ప్యాలెస్‌లో కలెక్షన్ చేసి హైదరాబా ద్‌కు తరలించడం మీకుపరిపాటిగా మారింది. చంద్ర బాబు 40సంవత్సరాలపాటు రాష్ట్రానికి ఎనలేని సేవలం దించారు.సీనియర్ జాతీయస్థాయి నాయకుడు చంద్ర బాబు గురించి విమర్శించే అర్హత జగన్‌కు లేదు.

#### వైసీపీకి 17 సీట్లు కూడా దక్కవు

175 సీట్లు గెలిస్తామన్న జగన్‌రెడ్డి పిట్ట కథ కథ గానే మిగిలిపోతుంది. కనీసం 17సీట్లు కూడా దక్కవ నే వాస్తవంలోకి వైసీపీ రావాలి. కడప, పులివెందుల పార్లమెంటు సీట్ల విషయంలో మీరు భంగపాటును ఎదుర్కోక తప్పదు. జగన్‌రెడ్డి పాలనతో విసిగివేసారిన మహిళలు వైసీపీ ఎమ్మెల్యేలను చేట, చీపుర్లతో తరిమే తరుముతారని రెడ్డప్పగారి శ్రీనివాసులు హెచ్చరించారు.

## నాడు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో నెం.1

# నేడు గంజాయి అక్రమ రవాణాలో నెం.1

- విశాఖకు ఎంత నష్టం జరుగుతున్నా వైసీపీకి పట్టదు
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి

అమరావతి: నాడు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం(నరేగా) పనుల వంటి వాటిలో రాష్ట్రం నెంబర్ 1 స్థానం సాధిస్తే నేడు గంజాయి అక్రమ రవాణాలో నెంబర్ 1 స్థానంలో ఉందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి ఆవేదన వ్యక్తంచేశారు. మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆమె మాటలు యధాతథంగా... ప్రతిరోజు గంజాయి దొంగ రవాణా, డ్రగ్స్, మాఫియా వార్తలే పత్రికల్లో దర్శనమిస్తున్నాయి. ఒకప్పుడు దేశం మొత్తానికి బియ్యం ఎగుమతి చేస్తూ అన్నపూర్ణగా పేరొందిన ఆంధ్రప్రదేశ్ నేడు జగన్‌రెడ్డి పాలనలో దేశం మొత్తానికి గంజాయి సరఫరా చేస్తూ గంజాయిప్రదేశ్‌గా మారింది. గంజాయి అక్రమ రవాణాలో ఏపీ మొదటి స్థానంలో ఉందని, ఏపీలో దొరికినంత గంజాయి దేశంలో మరే ఇతర రాష్ట్రంలో దొరకలేదని నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్సీబీ) నివేదిక 2021 వెల్లడించింది. 2021లో దేశవ్యాప్తంగా 7, 49,761 కిలోల గంజాయిని పట్టుకుంటే, అందులో 2,00,588కిలోలు మనరాష్ట్రంలోనే దొరికింది. దేశంలో పట్టుబడ్డ గంజాయిలో సగం ఏపీ, ఒడిషా ఈ రెండు రాష్ట్రాల్లోనే పట్టుబడింది. పట్టుబడ్డ గంజాయి 2,00,588 కిలోలు. పట్టుబడిన గంజాయి విలువ రూ.5,400కోట్లు. ఇంకాపట్టుబడకుండా అక్రమ రవాణా జరుగుతున్న గంజాయి విలువ ఎన్ని వేల కోట్లుంటుందో? రోజుకు వేల టన్నుల్లో గంజాయి రాష్ట్రం నుంచి రవాణా జరుగుతుంటే కేవలం 1775 కేసులు మాత్రమే నమోదయ్యాయంటే గంజాయి మాఫియాకు వైసీపీ పెద్దలు ఏవిధంగా సహకరిస్తున్నారో స్పష్టమవుతోంది.



### విశాఖకు ఎంత నష్టం జరుగుతున్నా వైసీపీకి పట్టదు

రుషికొండ బోడికొండ అవుతున్నా, విశాఖ స్టీల్ ప్లాంట్ తరలిపోతున్నా వైసీపీ ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా కూడా లేదు. విశాఖకు ఎంతనష్టం జరుగుతున్నా వైసీపీ నాయకులకు పట్టదు. వైసీపీ నాయకుల ఇళ్లల్లో,కార్లల్లో గంజాయి దొరుకుతున్నా పట్టించుకోవడంలేదు. ఇంతకన్నా దారుణమైన పరిస్థితి ఇంకేముంది. చాలా మంది వైసీపీ మంత్రులు తమ పదవులని ముఖ్యమంత్రి ఎక్కడ తీసేస్తారో అనే భయంతో ఏం మాట్లాడుతున్నారో వాళ్లకే అర్ధం కాకుండా మాట్లాడుతున్నారు.గతంలో ఏదైనాఅభివృద్ధి కార్యక్రమాలు జరిగితే వాటిగురించి ప్రజలుగొప్పగా చెప్పుకునే వారు. నేడు అభివృద్ధి కార్యక్రమాల గురించికాకుండా మత్తు, మాదక ద్రవ్యాల అక్రమరవాణా గురించి మాట్లాడుకుంటున్నారు. యువతను అన్నివిధాల నాశనం చేస్తున్న ప్రభుత్వం జగన్‌ది. దేశంలో ఏ ప్రాంతంలో గంజాయి దొరికినా దాని మూలాలు ఆంధ్రప్రదేశ్‌లోనే ఉంటున్నాయి.ముఖ్యంగా ఒరిస్సాసరిహద్దుల నుంచి ఉత్తారాంధ్ర నుంచి ఎక్కువగా రవాణా సాగుతుందని వార్తలు వస్తున్నాయి. ఉత్తారాంధ్రలోని మంత్రులు, ఎమ్మెల్యేలు వాటి గురించి ఏ మాత్రం ఆలోచించడం లేదు.

### రైతుల పాదయాత్రకు అడ్డంకులు

రైతులు పాదయాత్ర చేస్తే మాత్రం అడ్డంకులు సృష్టించి అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. అక్కడ రాజధాని ఎందుకు కట్టకూడదని తలాతోక లేని ప్రశ్నలను సంధిస్తుంటారు. ప్రభుత్వం యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా, మత్తు పదార్థాలకు బానిసలని చేసి వాళ్లని నిర్వీర్యం చేస్తోంది. ఉత్తరాంధ్ర ప్రజలని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. వేల టన్నుల గంజాయి రవాణా జరుగుతున్నా ఒక్కరోజైనా ప్రభుత్వం రౌండ్ టేబుల్ సమావేశం జరిపించిందా?ప్రభుత్వ సంస్థలను తాకట్టు పెడుతున్నప్పుడు బాధ్యత గల మంత్రులుగా ఏనాడైనా రౌండు టేబుల్ సమావేశం పెట్టారా? ఆఖరికి మహిళల మీద దాడులు జరుగుతుంటే సమావేశం పెట్టారా? నిరుద్యోగులకు ఉపాధి కల్పించే స్టీల్ ప్లాంటు వెళ్లి పోతున్నా రౌండు టేబుల్ సమావేశాలు పెట్టలేదు. మీరు మాట్లాడకపోతే మీ పదవులు పోతాయని నేడు జగన్‌రెడ్డి అనడంతో తూతూ మంత్రంగా నోటికొచ్చినట్లు ఎవరికి నచ్చినట్లు వాళ్ళు మాట్లాడారు. ఇటువంటి నాయకులకు రానున్న రోజులలో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారు.

### మత్తుపదార్థాల నిర్మూలనకు కృషి చేసిన చంద్రబాబు

చంద్రబాబుహయాంలో అభివృద్ధి,సంక్షేమం అనేవి రెండు కళ్ళుగా ముందుకుసాగేవి. మత్తు పదార్థాలను నిర్మూలించడానికి నిరంతరం కృషిచేశారు. అక్రమ రవాణానుఅడ్డుకొని పునరావృతంకాకుండా చేశారు. కానీ,నేడు రాజకీయ నాయకులు అంటేఇలా ఉంటారా అనేరీతిలో వైసీపీ వాళ్లు ఉంటున్నారు.వైసీపీ ఎంపీలు చేస్తున్న వెకిలిచేష్టలు, కొంతమంది చేస్తున్న దొంగ రవాణా,మహిళానాయకులు సంస్కారం లేకుండా మాట్లాడేపదజాలం ప్రపంచవ్యాప్తంగా సిగ్గుతో తలదించుకునే పరిస్థితినితీసుకుస్తున్నారు.రానున్న రోజుల్లో ప్రజలు చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసి జగన్‌రెడ్డికి బుద్ధిచెప్తారని గుమ్మడి సంధ్యారాణి హెచ్చరించారు.

## విజయవాడ టిడిపినేతకు రిమాండ్ తిరస్కరణ

### 41ఎ నోటీసు ఇవ్వాలని జడ్జి ఆదేశం

విజయవాడ: విజయవాడ పశ్చిమ నియోజక వర్గం 49వ డివిజన్‌కు టిడిపి నాయకుడు నీలం మనోజ్ పై పోలీసులు సెక్షన్ 324, 341 రెడ్ విత్ 34 ఐపిసి కింద ఎఫ్ఐఆర్ కట్టి, తరువాత సెక్షన్ 307 సెక్షన్ బనాయించి, హైదరాబాద్ యూసఫ్ గూడలో అరెస్టు చేసి బుధవారం చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరిచారు. నిందితులపై బెయిలబుల్ సెక్షన్ల నమోదయ్యాయని, పోలీసులు రాజకీయ ప్రేరేపిత కారణాలతో దానిని 307 క్రింద మార్చి హత్యా నేరం సెక్షన్ బనాయించారని నింది తుడి తరపున సీనియర్ న్యాయవాది గూడపాటి లక్ష్మీ నారాయణ వాదించారు. హత్యా నేరం మోపడానికి సరైన కారణాలు లేవన్న వాదనకు సంతృప్తి చెందిన న్యాయమూర్తి ఎం.సునీల్‌కుమార్ రిమాండ్ తిరస్క రించి అర్నేష్ కుమార్ గైడ్స్ లైన్స్ ప్రకారం నీలం మనోజ్‌కు 41 నోటీసు ఇచ్చి స్టేషన్ బెయిల్ ఇవ్వాల్సిందిగా ఆదేశించారు.

## ఎన్టీఆర్ పేరు తొలగించడంపై ప్రజా బ్యాలెట్



గుంటూరు: ఎన్టీఆర్ హెల్త్ యూని వర్సిటీకి వైకాపా ప్రభుత్వం ఎన్టీఆర్ పేరు తొలగింపు నిర్ణయాన్ని ఖండిస్తూ గుంటూరు వైద్య కళాశాల వద్ద తెలు గు టయువత గుంటూరు పార్ల మెంట్ అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన "ప్రజా బ్యాలెట్" కార్యక్రమంలో తెలుగు దేశంపార్టీ రాష్ట్ర కార్యనిర్వా హక కార్యదర్శి, ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్, గుంటూరు పశ్చిమ నియోజక వర్గ నాయకులు మన్నవ మోహన కృష్ణ పాల్గొని ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఓటు వేశారు.

# జోరువానలోనూ వడివడిగా మహాపాదయాత్ర!

◆ సంఘీభావం తెలిపిన వంగలపూడి అనిత

◆ మాపై దాడికి కుట్ర పన్నుతున్నారు: జెఎసి




(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

భారతదేశ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో అమరావతి రైతులు చేపట్టిన ఉద్యమం మలిదశలో మహాపాదయాత్రగా రూపాంతరం చెంది విజయవంతంగా ముందుకు సాగుతోంది. అమరావతి టు అరసవిల్లి మహాపాదయాత్ర 18వరోజైన గురువారం ఉదయం 8.30గంటలకు దెందులూరు నియోజకవర్గంలోని కొవ్వలిలో ప్రారంభమైంది. మధ్యాహ్నం శ్రీరామవరం భోజన విరామం తీసుకున్నారు. ఆ తర్వాత పెరుగు గూడెం వరకు యాత్ర కొనసాగింది. దారిపొడవునా మహిళలు వారుపోస్తూ హారతులిస్తూ ఘన స్వాగతం పలికారు. తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత గురువారం నాడు మహాపాదయాత్రకు సంఘీభావం తెలిపి పాదయాత్ర చేస్తున్న మహిళలతో కలిసి నడిచారు. కుండపోత వర్షాన్ని సైతం లెక్కచేయకుండా రాజధాని రైతులు చెక్కుచెదరని పట్టుదలతో పాదయాత్ర కొనసాగించారు.

## ప్రకృతి కూడా స్వాగతం పలుకుతోంది!

పెరుగుగూడెంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జెఎసి కన్వీనర్ శివారెడ్డి మాట్లాడుతూ... ప్రకృతి కూడా మహా పాదయాత్రకు మద్దతు తెలిపిందని, జోరు వర్షంలో కూడా పాదయాత్ర మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగుతోందని తెలిపారు. గ్రామా ల్లో ప్రజలు వర్షాన్ని లెక్కచేయకుండా రోడ్లపైకి వచ్చి మాకు సంఘీభావం తెలిపారన్నారు. ఇప్పటికీ మా పాదయాత్రపై వైసిపి నాయకులు అవాకులు చెవాకులు పేలుతున్నారు. ఉత్తరాంధ్ర వస్తే కాళ్ళు నరుకుతాం అని ప్రకటనలు చేస్తున్నారు. మా పాదయాత్ర గుడివాడ దాటాక బ్లూ మీడియా తప్పుడుప్రచారాన్ని ఉధృతం చేసింది. మాపై గుడ్లు, టమోటా లు వేయడానికి వైసిపి విఫలయత్నం చేసింది. వైసిపి అధినేత మాటలు నమ్మి మన భవిష్యత్తు చేసుకోవద్దని హితవుపలికారు. మా పాదయాత్ర దిగ్విజయంగా కొనసాగుతోంది. మా గత పాదయాత్ర ముగిసే సరికి ప్రభుత్వం మూడు రాజధానుల బిల్లు వెనక్కి తీసుకుంది. ఈసారి పాదయాత్ర ముగిసేసరికి ఎపి ప్రభుత్వం సుప్రీంకోర్టులో వేసిన ఎస్.ఎల్.పి రద్దు అయి తీరుతుందని అన్నారు.

## గాంధేయ మార్గంలోనే పోరాటం!

జేఏసీ కోకన్వీనర్ గద్దే తిరుపతిరావు మాట్లాడుతూ వైసిపి ఎన్నికల ముందు, ఎన్నికల తర్వాత చెప్పిన అబద్ధా ఓలు చూసి ప్రజలు తమకు సంఘీభావం తెలుపుతున్నారని అన్నారు. మంత్రులు మేకబోతు గాంభీర్యం ప్రదర్శిస్తూ పాదయాత్రపై నోరు పేలుతున్నారు. ప్రజల్లో పాదయాత్రపై విస్తృతంగా చర్చజరుగుతోంది. న్యాయస్థానంలో వైసిపి ప్రభుత్వం అసమర్థతతేలి పోయిందన్నారు. ఆ అక్కసుతోనే మాపై దాడికి విఫలయత్నాలు చేస్తున్నారు. అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి ఒక వర్గ నాయకుడిగా ప్రజలను రెచ్చగొట్టాడని అన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా మేము మా సహనం కోల్పోము,గాంధేయ మార్గంలో మా పోరాటాన్ని కొనసాగిస్తాం..ప్రజా రాజధానిగా అమరావతి కొనసాగేలా విజయం సాధించి తీరుతామని తిరుపతిరావు పేర్కొన్నారు.



## నేటి మహా పాదయాత్ర వివరాలు

మహాపాదయాత్ర 19వరోజైన శుక్రవారం ఉదయం దెందులూరు నియోజకవర్గం పెరుగుగూడెం నుంచి ఉదయం 8.30 గంటలకు ప్రారంభమవు తుంది. తిమ్మాపురంలో మధ్యాహ్నం భోజన విరామం తీసుకుంటారు. గోపాలపురం నియోజకవర్గం ద్వారకా తిరుమలవరకు యాత్ర కొనసాగుతుంది.













# అబార్షన్‌పై సుప్రీంకోర్టు కీలక తీర్పు

## వివాహితకైనా, అవివాహితకైనా ఆ హక్కు ఉంది



న్యూఢిల్లీ: అబార్షన్‌పై సుప్రీంకోర్టు గురువారం సంచలన తీర్పు ఇచ్చింది. సురక్షితంగా, చట్టబద్ధంగా గర్భాన్ని తొలగించుకునేందుకు వివాహితైనా, అవివాహితైనా అర్హురాలేనని సుప్రీంకోర్టు పేర్కొంది. మహిళలు వివాహితులై ఉండాల్సిన నియమం ఏమీ లేదని సుప్రీం అభిప్రాయపడింది. మెడికల్ ప్రెగ్నెన్సీ చట్టం ప్రకారం ఒంటరి, అవివాహిత మహిళలకు కూడా అబార్షన్ చేయించుకునే హక్కు ఉందని తెలిపింది. కానీ,రూల్స్ ప్రకారం 24వారాల లోపుగర్భాన్ని మాత్రమే తొలగించుకునే అవకాశం ఉందని కోర్టు స్పష్టం చేసింది. వివాహితుల అత్యాచారం విషయంలోనూ ప్రెగ్నెన్సీ యాక్ట్ వర్తిస్తుందని కోర్టు తెలిపింది. వివాహిత మహిళలు, అవివాహిత మహిళల మధ్య తేడాను చూడడం కృత్రిమం అవుతుందని, అది రాజ్యాంగ విరుద్ధమని కూడా కోర్టు పేర్కొంది.

అబార్షన్ అంశంపై మణిపూర్‌కు చెందిన ఓ మహిళ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ డీవై చంద్రచూడ్, ఏఎస్ బొప్పన్న, జేబీ పర్దివాలాలతో కూడిన ధర్మాసనం విచారణ విచారించింది. అవివాహిత మహిళ 20వారాల తర్వాత గర్భాన్ని తొలగించరాదన్న నియమం సరైనది కాదని ధర్మాసనం అభిప్రాయపడింది. ఒకవేళ అలా నియంత్రిస్తే, అది రాజ్యాంగంలోని 14వ ఆర్టికల్‌ను ఉల్లంఘించినట్లే అవుతుందని కోర్టు తెలిపింది. మెడికల్ టర్మినేషనల్‌లోని రూల్ 3బీ(సీ) కేవలం వివాహిత మహిళలకే వర్తిస్తే, అప్పుడు అవివాహితులు సెక్స్ లో పాల్గొనడం లేదన్న అర్థం వస్తుందని కోర్టు తెలిపింది.

### అత్యాచార బాధితులకు 24 వారాల వరకు అవకాశం

మైనర్లు, అత్యాచార బాధితులు, గర్భ సమస్యలు ఉన్నవాళ్లు తమ గర్భాన్ని 24 వారాల వరకు తొలగించుకునే అవకాశం ఉంది. కానీ ఇష్టపూర్వకంగా శృంగారం పాల్గొన్న వారి కేసుల్లో మాత్రమే ఆ నియమం 20 వారాలు మాత్రమే ఉంది. ఈ తేడా ఉండరాదు అని కోర్టు ఇవాళ అభిప్రాయపడింది.

## గాలి జనార్ధన్‌రెడ్డికి మనవరాలు పుట్టిందా?

### సీబీఐని విచారించమన్న సుప్రీం కోర్టు

ఢిల్లీ:ఓబుళాపురం మైనింగ్ కుంభకోణం కేసులో ప్రధాన నిందితుడు, కర్ణాటక మాజీ మంత్రి గాలి జనార్ధన్‌రెడ్డికి మనవరాలు పుట్టిన మాట నిజమవునా?కాదా? తెలుసుకోమని సుప్రీం కోర్టు గురువారం సీబీఐని ఆదేశించింది. తనకు మనవరాలు పుట్టిందని, చూడడానికి బళ్లారి వెళ్లేందుకు రెండు వారాలు అనుమతించాలని జనార్ధన్‌రెడ్డి కోర్టులో పిటిషన్ దాఖలుచేశారు.ఆ పిటిషన్‌పై జస్టిస్ ఎంఆర్‌షా, జస్టిస్ కృష్ణమురారితో కూడిన ద్విసభ్య ధర్మాసనం బుధవారం విచారణ జరిపింది. గాలి చెప్పిన విషయం నిజమా?కాదా? తెలుసుకోవాలని సీబీఐ ధర్మాసనం ఆదేశించింది. తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది.

### విచారణ జాప్యంపై సుప్రీం కోర్టు ఆగ్రహం

ఓబుళాపురం మైనింగ్ కుంభకోణం కేసుల్లో ఇంత వరకు విచారణ మొదలుపెట్టకపోవడంపై సుప్రీం కోర్టు ఇటీవల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ కేసు నమోదై 12ఏళ్లు నడిచినా ట్రయల్ ప్రారంభించకపోవడం దురదృష్టకరమని పేర్కొంది. విచారణ వేగవంతం చేయాలని సుప్రీంకోర్టు గతేడాది ఆగస్టులో ఆదేశించినా ఎటువంటి పురోగతీ లేదని, దీనిని సహించలేమని కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది.

# నేడు నామినేషన్ వేయనున్న దిగ్విజయ్ సింగ్

## అశోక్ గెహ్లాట్ ముఖ్యమంత్రి పదవికి ముప్పు





న్యూఢిల్లీ : కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి ఆ పార్టీ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ శుక్రవారం నామినేషన్ పత్రాలను దాఖలు చేయనున్నారు. జైపూర్‌లో జరిగిన పరిణామాల నేపథ్యంలో అశోక్ గెహ్లాట్ ముఖ్యమంత్రి పదవికి ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందంటున్నారు. రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీతో సమావేశమైన అనంతరం, తాను పార్టీ అధ్యక్ష పదవికి పోటీ చేయడంలేదని చెప్పారు. గెహ్లాట్ తప్పుకోవడంతో దిగ్విజయ్ సింగ్ నామినేషన్ పత్రాలను దాఖలు చేయబోతున్నారు.

### గాంధీ కుటుంబం లేకపోతే కాంగ్రెస్ పార్టీ శూన్యం

నెహ్రూ-గాంధీ కుటుంబంలేక పోతే కాంగ్రెస్‌పార్టీ శూన్యమేనని దిగ్విజయ్ సింగ్ చెప్పారు. ఆయన గురువారం ఇక్కడ మీడియాతో మాట్లాడారు. తన ఎదుగుదలకు కారణం కాంగ్రెస్ పార్టీయేనని చెప్పారు. 99 శాతం మంది కాంగ్రెస్‌వాదులు నెహ్రూ-గాంధీ కుటుంబీకులను సమర్థిస్తున్నట్లు తెలిపారు. పార్టీకి ముఖచిత్రంగా ఎవరిని ప్రచారం చేస్తారని ప్రశ్నించినపుడు ఆయన ఈ విధంగా స్పందించారు. వారు లేకపోతే కాంగ్రెస్‌కు గుర్తింపు ఉండేదికాదన్నారు.అశోక్ గెహ్లాట్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పోటీ చేసిఉంటే,పార్టీ ఆయన నిర్ణయాన్ని గౌరవించి ఉండేదని చెప్పారు.

### గెహ్లాట్ సీఎం పదవికి ముప్పు

కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఎన్నికల బరి నుంచి తప్పుకున్న గెహ్లాట్‌కు ముఖ్యమంత్రి పీఠం ఉంటుందా? ఊడుతుందా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మరో రెండురోజుల్లో రాజస్థాన్ సీఎంపై సోనియా గాంధీ నిర్ణయం తీసుకుంటారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ చెప్పారు. సీఎం అభ్యర్థిగా సచిన్ పైలట్‌ను గెహ్లాట్ వర్గం వ్యతిరేకించడాన్ని కాంగ్రెస్ అధిష్ఠానం సీరియస్‌గా తీసుకుంది. సీడబ్ల్యూసీ సభ్యులు కూడా ఆయనను అధ్యక్ష రేసు నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. గెహ్లాట్‌పై సోనియా అసంతృప్తితో ఉన్నారని, ఇది సచిన్ పైలట్‌కు అనుకూలంగా ఉండవచ్చని భావిస్తున్నారు. మరో వైపు గెహ్లాట్ అనుకూల ఎమ్మెల్యేలు పైలట్‌ను సీఎం చేస్తే.. తామంతా రాజీనామాలు చేస్తామని తెగేసి చెప్పారు. ఈ నేపథ్యంలో సోనియా నిర్ణయం ఎలా ఉంటుందన్న దానిపై చర్చ జరుగుతోంది.




## నోబెల్ బహుమతి గ్రహీత బిషప్ కార్లోస్

# లైంగిక వేధింపులపై దర్యాప్తు కొనసాగుతోంది

### సంచలన విషయాలను ప్రకటించిన వాటికన్ అధికార ప్రతినిధి బ్రూనీ



వాటికన్ సిటీ: నోబెల్ బహుమతి గ్రహీత బిషప్ కార్లోస్ బెలో పిల్లలపై అత్యాచారానికి పాల్పడ్డారని యువకులపై లైంగికదాడిచేశారన్న ఆరోపణలపై 2019లో వాటికన్‌చే దర్యాప్తు కొనసాగుతున్నట్లు వాటికన్ అధికార ప్రతినిధి మాటియో బ్రూనీ గురువారం సంచలనాత్మక విషయాలను వెల్లడించారు. 1996లో నోబెల్ శాంతి బహుమతిని పంచుకున్న బిషప్ కార్లోస్ బెలో తూర్పు తైమూర్‌లో 20 ఏళ్ల కాలంలో తక్కువ వయస్సు గల అబ్బాయిలపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న నోబెల్ శాంతి బహుమతి గ్రహీత బిషప్‌పై కొన్ని పరిమితులు విధించినట్లు తెలిపారు. "ఇందులో అతని కదలికలకు, అతని కేబినెట్ నిర్వహణపై పరిమితులుఉన్నాయి. , మైనర్లతో స్వచ్ఛంద సంపర్కాన్ని నిషేధించడం, ఇంటర్వ్యూలు, పరిచయాలపై నిషేధం విధించినట్లు చెప్పారు.

2021లో ఈ పరిమితులను మరింత కఠినతరం చేస్తూ సవరణ చేశారు, వాటిని బెలో వాటిని అధికారికంగా అంగీకరించారని చెప్పారు. 1996లో నోబెల్ శాంతి బహుమతిని పంచుకున్న బిషప్ కార్లోస్ బెలో 2019లో వాటికన్‌చే మొదటిసారిగా దర్యాప్తు ఎదుర్కొన్నారు. యువకులపై దాడి చేసి వారిపై అత్యాచారానికి పాల్పడ్డారని ఆరోపణలున్నాయి. 2020 సెప్టెంబరులో ఆరోపణల నేపథ్యంలో (వాటికన్) అతనిపై కొన్ని క్రమశిక్షణా పరిమితులను విధించింది. 1980ల నుండి 2000 వరకు యువకులపై బెలో లైంగిక దాడి చేసినట్లు డచ్ వారపత్రిక డి గ్రోయెన్ ఆమ్‌స్టర్‌డామర్ దర్యాప్తును ప్రచురించిన ఒక రోజు తర్వాత ఈ ప్రకటన వచ్చింది. "ఆ రాత్రి బిషప్ నన్ను రేప్ చేసి లైంగికంగా వేధించాడు" అని ఆరోపించిన ఒక బాధితుడు చెప్పాడు. " నేను నోరెత్తకుండా ఉండాలన్న ఉద్దేశంతో అతను నాకు కొంత డబ్బు కూడా ఇచ్చాడని తెలిపాడు. తూర్పు తైమూర్‌లో అత్యంత గౌరవనీయమైన వ్యక్తి అయిన బెలో ఇండోనేషియా ఆక్రమణ సమయంలో దేశంలో మానవ హక్కుల రక్షణలో తన పాత్రకు నోబెల్ బహుమతిని గెలుచుకున్నాడు. ఆరోగ్య కారణాల వల్ల 2002లో పదవికి రాజీనామా చేశారు. ఇతర బాధితుల గురించి ప్రస్తావించిన డి గ్రోనే ఆమ్‌స్టర్‌డామర్, బెలోపై ఆరోపణల గురించి తెలిసిన రాజకీయ నాయకులు స్థానిక చర్చి సభ్యులతో సహా సుమారు 20 మంది వ్యక్తులతో మాట్లాడినట్లు చెప్పారు.

# అత్యాచారం కేసులో నేపాల్ క్రికెట్ టీమ్ మాజీ కెప్టెన్

### ఇంటర్ పోల్ సహకారానికి అభ్యర్థన

ఖాట్మండు: అత్యాచారం కేసు ఎదుర్కొంటున్న నేపాల్ క్రికెట్ టీమ్ కెప్టెన్ ఆచూకీ కనుగొనడానికి నేపాల్ ప్రభుత్వం ఇంటర్‌పోల్ సహాయం కోరింది. 17 ఏళ్ల బాలికపై అత్యాచారం ఆరోపణల నేపథ్యంలో నేపాలీ కోర్టు ఈ నెల ప్రారంభంలో నేపాల్ క్రికెట్ టీమ్ కెప్టెన్ సందీప్ లామిచానేపై అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. పరారీలో సస్పెండ్‌కు గురైన జాతీయ క్రికెట్ కెప్టెన్‌ను గుర్తించేందుకు నేపాలీ పోలీసులు ఇంటర్‌పోల్ సహాయం కోరినట్లు మంగళవారం తెలిపారు.

17 ఏళ్ల బాలికపై అత్యాచారం ఆరోపణల నేపథ్యంలో నేపాలీ కోర్టు ఈ నెల ప్రారంభంలో సందీప్ లామిచానేపై అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. తాజాగా ఓ టోర్నమెంట్‌లో ఆడిన లామిచానే కరేబియన్‌లో ఉండిపోయినట్లు భావిస్తున్నారు. అతని ఆచూకీ కోసం సభ్య దేశాల సహకారం కోరుతూ ఇంటర్‌పోల్ ఆదివారం అతనిపై "డిఫ్యూజన్" నోటీసు జారీ చేసిందని నేపాలీ పోలీసు ప్రతినిధి టెక్ ప్రసాద్ రాయ్ ఎఎఫ్ పికి తెలిపారు. "అతనిపై అత్యాచారం ఫిర్యాదు కేసు దర్యాప్తు కోసం లామిచానే అరెస్టుకు



Image tweeted by @aryal_ashmin

ఇది సహాయపడుతుందని మేము ఆశిస్తున్నాము" అని తెలిపారు. కాగా, ఆరోపణలపై దర్యాప్తు ఎదుర్కొనేందుకు వీలైనంత త్వరగా తాను ఇంటికి తిరిగి వస్తానని లామిచానే ఆదివారం సోషల్ మీడియాలో ప్రతిజ్ఞ చేశాడు. తన ఆచూకీని వెల్లడించకుండా 22 ఏళ్ల తాను మానసిక, శారీరక స్థితి కారణంగా ఒంటరిగా ఉన్నానని ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేశాడు, అరెస్ట్ వారెంట్ నన్ను మానసికంగా కలవరపరిచిందని చెప్పాడు.

2018లో వన్డే అంతర్జాతీయ హోదా పొందిన పర్వత ప్రాంతమైన నేపాల్‌లో క్రికెట్ అభివృద్ధికి లామిచానే అంబాసిడర్‌గా ఉన్నాడు. 2018లో ఇండియన్ ప్రీమియర్ లీగ్ కోసం అతను ఢిల్లీ క్యాపిటల్స్ చే కొనుగోలుచేయబడినపుడు అతనికి బారీ బ్రేక్ వచ్చింది. అప్పటి నుండి అతను నేపాల్ యొక్క అత్యంత డిమాండ్ ఉన్న క్రికెటర్. అరెస్ట్ వారెంట్ జారీ అయిన తర్వాత అతను జాతీయ జట్టు కెప్టెన్‌గా సస్పెన్షన్ కు గురయ్యారు. తర్వాత అతను జమైకా తల్లావాస్ తరపున ఆడుతూ కరేబియన్ ప్రీమియర్ లీగ్ నుండి వైదొలిగాడు. గత ఆర్థిక సంవత్సరంలో నేపాల్‌లో సుమారు 2,300 రేప్ కేసులు నమోదయ్యాయి, పోలీసుల కథనం హక్కుల కార్యకర్తలు ఇంకా చాలా దాడులు నివేదించలేదు. మీటూ ఉద్యమం సమయంలో నేపాల్‌లో కొద్దిమంది మహిళలు మాత్రమే మాట్లాడారు.

# ఏ సీఎంకు రాని దుర్మార్గపు ఆలోచనలు జగన్‌రెడ్డి రావడం శోచనీయం : కోవెలమూడి రవీంద్ర



**గుంటూరు:** గురువారం 37,38 డివిజన్ అధ్యక్షులు ముత్తినేని రాజేష్ మరియు మానం శ్రీనివాస్ ఆధ్వర్యంలో బృందావన్ గార్డెన్స్ 4వ లైన్ మెయిన్ రోడ్ నుండి బాదుడే బాదుడు కార్యక్రమం ప్రారంభం అయ్యింది. ఈ కార్యక్రమానికి పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర పాల్గొని ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పాలభిషేకం చేసి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ ప్రత్యేకంగా రూపొందించిన కరపత్రాలను పంచుతూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ఈసందర్భంగా కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ సామాన్య ప్రజలను పన్నులతో పీడిస్తున్న విధానాన్ని ప్రజలు చీదరించుకుంటున్నారని అన్నారు. ఏ ముఖ్యమంత్రి రాని దుర్మార్గపు ఆలోచనలు జగన్ రెడ్డికి రావటం శోచనీయం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని తాకట్టు పెడుతూ, ప్రజల సొమ్మును తన కేసులు వాదించే లాయర్లకు, ప్రభుత్వ సలహాదారులకు, సాక్షి పేపర్, మీడియా ఛానల్‌కి దోచి పెట్టటమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగింపు వంటి తప్పుడు నిర్ణయం ఉపసంహరించుకొని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు తిరిగి పెట్టేవరకు టీడీపీ పోరాటం చేస్తుందన్నారు. నాలుగు దశాబ్దాల చంద్రబాబు నాయుడు రాజకీయ జీవితంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి, ప్రజల ఉజ్వల భవిషత్ కోసం అహర్నిశలు పాటు పడ్డారని, ప్రజలు తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావటానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ అధ్యక్షులు,కార్పొరేటర్లు, కార్పొరేటర్ అభ్యర్థులు రాష్ట్ర పార్లమెంట్ అన్ని అనుబంధ కమిటీ సభ్యులు, మహిళా కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# కంచెర్ల శ్రీకాంత్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

● సత్యవేడులో పట్టభద్రుల టీడీపీ అభ్యర్థి పరిచయ కార్యక్రమం



**సత్యవేడు:** రాబోయే రాయలసీమ తూర్పు శాసనమండలి పట్టభద్రుల అభ్యర్థిగా కంచెర్ల శ్రీకాంత్‌ను గెలిపించాలని టీడీపీ తిరుపతి పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు కె. సతీష్‌నాయుడు పిలుపునిచ్చారు. గురువారం పిచ్చాటూరు మండలంలో పిచ్చాటూరు టౌన్ నందు సత్యవేడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ జేడీ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ అభ్యర్థి పరిచయ కార్యక్రమం నిర్వహించారు. పట్టభద్రుల ఎన్నికల్లో కంచెర్ల శ్రీకాంత్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సూచించారు. మరో వైపు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఓటర్ నమోదు వెరిఫికేషన్, సభ్యత్వ నమోదు, బాదుడే బాదుడు కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు డి. పద్మనాభ రాజు, జిల్లా మహిళా అధ్యక్షులు ఉష చక్రాల, అంగన్వాడి కమిటీ జెన్నిఫర్, పిచ్చాటూరు మండలం మాజి జెడ్పీటీసీ వెంకటరత్నం నాయుడు, జెడ్పీటీసీ అభ్యర్థి రమేష్ నాయుడు, మాజి మార్కెటింగ్ కమిటీ చైర్మన్ దొరవేలు రెడ్డి,కీలపుడి మాజి సర్పంచ్ రామకృష్ణ రాజు,లక్ష్మన్ రాజు, గోవర్ధనగిరి సురేష్ బాబు నాయుడు, మునుస్వామి నాయుడు, గోపి, తెన్నంబేట రఘు నాయుడు, సురేష్ నాయుడు, పిచ్చాటూరు సీనియర్ నాయకులు ఎం.ఎస్.ధర్మా రెడ్డి, ఎం.డి.రాజేంద్రన్‌రెడ్డి, జయచంద్ర రెడ్డి, పురుషోత్తం రెడ్డి, రజనీ, యేసుపాదం, వేలూరు సురేష్ నాయుడు, రఘు నాయుడు, మునిరత్నం నాయుడు, నాగరాజ్ నాయుడు, సురేష్, మురుగేసన్, సోలమన్, వెంగలత్తూరు కృష్ణమూర్తి నాయుడు, దణపాల్, శింబు, జబరాజ్, కాట్టయ్యా,అడవికొడియంబేడు వెంకటేశులు నాయుడు, సుదర్శన్ నాయుడు, శేకర్, కుమార్ నాయుడు, మడియూరు గజేంద్ర రెడ్డి, శ్రీను, రామగిరి గోపాల్ నాయుడు, గజేంద్ర, కారూరు చంద్రా రెడ్డి, బాల రెడ్డి, చంద్ర, ఎలుమలై, రజానగరం బాబు నాయుడు, గిరి నాయుడు, బాక్కియరాజ్, ఎస్.ఎస్.బి పేట సబ్బురాయులు నాయుడు, హనుమంతాపురం వెంకటేష్, నీరువాయ్ రామమూర్తి నాయుడు, నందగోపాల్, చిన్నదొరై, విక్రమ్, ఏకాంబరం, దయాకర్, దేసన్, ప్రతాప్, అప్పంబట్టు నెహ్రూ రెడ్డి, చొక్కలింగం రెడ్డి, మణి రెడ్డి, సతీష్ కుమార్ రెడ్డి, రామాపురం వడివేలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్ని నిలువునా దోచుకుంటున్న జగన్‌రెడ్డి

● తెనాలిలో మాజీ మంత్రి ఆలపాటి రాజా ఆధ్వర్యంలో బాదుడే బాదుడు



**తెనాలి:** రాష్ట్రంలో పెరిగిన ధరల వల్ల సామాన్య ప్రజలు బ్రతికే పరిస్థితి లేదని, గతంలో ఎప్పుడూ కూడా ఈ స్థాయిలో ధరలు చూడలేదని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ వ్యాఖ్యానించారు. గురువారం తెనాలిలోని 33వ వార్డులో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జగన్‌రెడ్డి పాలనలో ప్రజల్ని ఏవిధంగా దోచుకుంటున్నారో తెలియజేస్తూ రూపొందించిన ప్రత్యేక కరపత్రాన్ని ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. రాష్ట్రంలో పెరిగిన నిత్యావసర ధరలు, విద్యుత్ చార్జీలు, ఆర్టీసీ చార్జీలను మరియు పెట్రోలు డీజిల్ ధరలను నిరసిస్తూ గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. మూడేళ్ళ వైసీపీ పాలనలో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలపై ప్రభుత్వం మోపుతున్న అధిక ధరల వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని దోచుకు తింటున్న జగన్‌రెడ్డి

● తాడేపల్లిలో టీడీపీ శ్రేణుల బాదుడే బాదుడు



**తాడేపల్లి:** జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని దోచుకు తింటున్నారని తాడేపల్లి మండల టీడీపీ అధ్యక్షులు అమరా సుబ్బారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లి మండలం మెల్లెంపుడి గ్రామంలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నారు. వైసిపి పాలనలో ప్రజలపై పెరిగిన పన్నుల భారం, నిత్యావసర సరుకుల ధరలు, పెరిగిన కరెంట్ ఛార్జీలు, గ్యాస్ ధరలు భారీగా పెంచారని అన్నారు. ఒక్క అవకాశం అని చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి అతని అనుచరులు రాష్ట్రాన్ని దోచుకు తింటున్నారని మీరు మళ్ళీ పొరపాటున వైసీసీకి ఓటు వేయొద్దని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలపై ధరల మోత, పన్నుల బాదుడు

● పెనుకొండలో బి.కే పార్థసారిధి ఆధ్వర్యంలో బాదుడే బాదుడు



**పెనుకొండ:** జగన్ రెడ్డి ప్రజలపై భారాలు, ధరల మోత మోగిస్తూ అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నాడని సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షులు, నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బి.కే పార్థసారిధి ఆగ్రహం వ్యక్తం చేశారు. గోరంట్ల మండలం రెడ్డిచెరువుపల్లి పంచాయతీలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న జగన్‌రెడ్డి ప్రభుత్వానికి ప్రజలు వచ్చే ఎన్నికల్లో చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చిన్నప్పయ్య. మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ.కన్వీనర్ సోము. సర్పంచ్ అశ్వర్థ రెడ్డి, గిరిధర్ గౌడ్. లీలావతి.వీరనారాయణరెడ్డి, రాజారెడ్డి.చంద్ర నాయక్ బుదిలి బాలాజీ,బ్రాహ్మయ్య.పాలసముద్రం మనోహర్,మూర్తి, గంగాధర్,శ్రీరాములు, అశ్వర్థ, చాంద్ బాషా ,చలపతి,రంగనాయకులు, గంగంపల్లి నరసింహులు,నరేష్, విక్రమ్, రాఘవేంద్ర, రఘు, చంద్రప్ప, సాలెప్ప, నారాయణ, రాజా రెడ్డి, స్వామి, రాఘవేంద్ర, సీనపలి రవి మోహన్, మురళి, నరసింహప్ప, కే. నరసింహప్ప బుదిలి హుస్సేన్, వేణు, లక్ష్మీపతి, వెంకటేష్, రమణ, మహేంద్ర, కృష్ణ, శ్రీనివాసులు యాదవ్, అశోక్, శీన వడిగేపల్లి సర్పంచ్ నృసింహమూర్తి, లక్ష్మీపతి హరీష్ రెడ్డి, షణ్ముఖ నాయక్, రామాంజినేయులు, శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ పేరు తొలగింపు కుట్రపూరితం : కిడారి శ్రావణ్‌కుమార్



అరకు: విజయవాడలోని హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ మాజీ మంత్రి కిడారి శ్రావణ్‌కుమార్ రిలే నిరాహార దీక్ష చేపట్టారు. నియోజకవర్గంలోని డుంబ్రిగూడ మండలం కించుమండ సంతలో ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం పేరును కుట్రపూరితంగా తొలగించడం దారుణమని మండల పార్టీ అధ్యక్షులు తుడుమూ సుబ్బారావు ఆధ్వర్యంలో శ్రేణులు నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపారు. ఎన్టీఆర్ పేరు కొనసాగించే వరకు తాము పోరాటం చేస్తామన్నారు.

● అరకులో టీడీపీ శ్రేణుల నిరసన దీక్ష

ఈ కార్యక్రమంలో వంతాల నాగేశ్వరావు, మాజీ జి.సి.సి చైర్మన్ సీనియర్ నాయకులు శెట్టి లక్ష్మణుడు, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ సాగర సుబ్బారావు, అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు కమిడి సుబ్బారావు, పార్లమెంట్ టీఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి మంద్యగురు స్వామి, సర్పంచ్ పాంగి పాండు, రంగస్వామి, ఎస్టీ సెల్ అధ్యక్షుడు గొల్లోరి ప్రసాద్, టీడీపీ యూత్ నాయకులు అతంబిడి ఆనందరావు, కినుబుడ్డి సురేష్ కుమార్, పవన్ కుమార్, కొర్ర నాగరాజు, టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు సీదరి పవన్ కుమార్, సీనియర్ నాయకులు అడ్డకట్ల సుబ్బారావు, తెడబరికి గేన్ను, డేవిడ్, రమేష్, గుజ్జెలీ బొంజుబాబు, అరకు అసెంబ్లీ ఐటీడీపి కో కన్వీనర్ ఉ బ్బెటి శివసాగర్, గూడ వైస్ సర్పంచ్ రాంబాబు, వార్డు మెంబర్లు బోయిన మత్యారాజు రాంబాబు, కొర్ర త్రినాథ్, మాజీ ఎంపీటీసి సాకేరి అర్జున్, టీడీపీ మండల నాయకులు కిల్లో నర్సు, కొర్ర నాగరాజు, కిలో దన్ను, గణేష్, గురు, ప్రసాద్, రమేష్, నర్సయ్య, శోభ దనుర్జయ్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ తొత్తులుగా మారిన అధికారులు : మాదినేని

● కళ్యాణదుర్గంలో నిరసన దీక్షా శిబిరాన్ని తొలగించడంపై మండిపాటు

కళ్యాణదుర్గం: అధికారులు వైసీపీకి తొత్తులుగా మారి టీడీపీ శ్రేణుల్ని ఇబ్బందులకు గురిచేయడం తగదని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ మాదినేని ఉ మామహేశ్వరనాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయవాడలోని హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ ఉమామహేశ్వరనాయుడు ఆధ్వర్యంలో పాత మార్కెట్ సెంటర్లో ఏర్పాటు చేసిన నిరసన దీక్షా శిబిరాన్ని మున్సిపల్ అధికారులు తొలగించారు. ఐదు రోజుల పాటు దీక్ష చేపట్టేందుకు టీడీపీ శ్రేణులు ఏర్పాటు చేయగా అధికారులు వాటిని తొలగించడం దారుణమన్నారు. ప్రజాస్వామ్య దేశంలో నిరసన తెలిపే హక్కు కూడా లేదా? అని ప్రశ్నించారు.



ఎన్టీఆర్ పేరు తొలగించడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించే వరకు తమ పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆళ్ళగడ్డలో నిరసన చేపట్టిన అఖిలప్రియ



● ఎన్టీఆర్ పేరు మార్పుపై ఆగ్రహం

ఆళ్ళగడ్డ: ఎన్టీఆర్ విశ్వవిద్యాలయం పేరును ప్రభుత్వం కుట్ర పూరితంగా మార్చిందని మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ వ్యాఖ్యానించారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆళ్ళగడ్డలో ఆమె నిరసన దీక్ష చేపట్టారు. హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చుతూ ప్రభుత్వం విడుదల చేసిన జీవో కాపీలను దగ్ధం చేశారు. ప్రపంచవ్యాప్తంగా వర్సిటీకి గుర్తింపు తెచ్చిన ఎన్టీఆర్ పేరు మార్చడం దుర్మార్గమన్నారు. జగన్‌రెడ్డికి అభివృద్ధి చేయడం చేతగాక ఇటువంటి పనులకు శ్రీకారం చుట్టారని, ఉన్న పేరు తొలగించడం చరిత్రలో ఇంత వరకు ఎక్కడా జరగలేదన్నారు. 1986కు పూర్వం ఆంధ్రప్రదేశ్‌లో హెల్త్ యూనివర్సిటీ అనే కాన్సెప్ట్ లేదన్నారు. మెడికల్ కాలేజీలు యూనివర్సిటీలకు అనుసంధానంగా ఉండేవని తెలిపారు. రాష్ట్రం లో హెల్త్ ఎడ్యుకేషన్ బాగుపరచాలనే ఉద్దేశంతో అప్పటి ముఖ్యమంత్రి అన్న నందమూరి తారక రామారావు మదిలోని ఆలోచనకి వాస్తవ రూపమే హెల్త్ యూనివర్సిటీ అని అఖిలప్రియ పేర్కొన్నారు. ఎన్టీఆర్ మరణం తరువాత 1998 ఆయన ఆలోచనకు ప్రతి రూపమైన హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీగా అప్పటి ప్రభుత్వం పేరు పెట్టిందని గుర్తుచేశారు. 1986లో విజయవాడలోని సిద్ధార్థ మెడికల్ కాలేజీని స్టేట్ గవర్నమెంట్ తీసుకొని హెల్త్ యూనివర్సిటీగా మార్చటం జరిగిందని తెలిపారు. హెల్త్ యూనివర్సిటీకి రాజకీయాలకు అతీతంగా ఎన్టీఆర్ పేరును కొనసాగించడం వందశాతం కరెక్ట్ అని స్పష్టం చేశారు. వెంటనే నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కు తీసుకోవాలని, లేకుంటే భారీ ఎత్తున ఆందోళన చేపడతామని ఆమె హెచ్చరించారు. ఈ దీక్షలో అఖిలప్రియ భర్త భార్గవ్ రామ్ సైతం పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అరాచక పాలన

● బాదుడే బాదుడులో పాల్గొన్న శ్రేణులు



అరకు :రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని, ప్రజా వ్యతిరేక పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని అరకు మండల టీడీపీ నేతలు పేర్కొన్నారు. గురువారం అరకు పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీ మంత్రి కిడారి శ్రావణ్‌కుమార్ ఆదేశాల మేరకు టీడీపీ శ్రేణులు ముంచంగిపుట్టు మండలం పెదగుడ, సుజనకోట పంచాయితీలలో గలగండ, సారథి, గొడుగులపుట్ గ్రామాలలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అరకు పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రటరీ పాంగి శాస్త్రిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఉందో లేదో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. మారుమూల ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు లేక ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని అయినా ప్రభుత్వం పట్టించుకోని స్థితిలో ఉందన్నారు. ప్రజలకు భారంగా మారిన వైసిపి ప్రభుత్వాన్ని ప్రజలు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నీలకంఠ పాత్రో, టీడిపి నాయకులు పెలమల చిరంజీవి, దనుర్జయ్, మండి ప్రభాకర్, చెండా గోపాల్, మండి సదానందం, జి.ఉదయ్, దాశరథి, సీతారామ్, సేనాపతి, మిలకు, లక్ష్మణ్, భగత్ రామ్, సాదురం, రామచంద్ర టీడిపి కార్యకర్తలు అభిమానులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పెడనలో రెండో రోజు కొనసాగిన రిలే నిరాహార దీక్ష



పెడన: హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కృష్ణా జిల్లా పెడన నియోజకవర్గంలో కాగిత కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు రెండో రోజు నిరసన దీక్ష చేపట్టారు. విశ్వవిద్యాలయానికి ఎన్టీఆర్ పేరు తొలగించి వైఎస్ఆర్ పేరు పెట్టడాన్ని వారు నిరసించారు. గతంలో ఏ ప్రభుత్వం ఇటువంటి నీచమైన కార్యక్రమానికి పూనుకోలేదని, యూనివర్సిటీ పేరు తొలగింపు గత చరిత్రలో ఎన్నడూ చోటు చేసుకోలేదన్నారు. జగన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించే వరకు పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కళ్యాణదుర్గంలో టీడీపీ శ్రేణుల నిరసన



అనంతపురం: హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని కళ్యాణదుర్గం టీడీపీ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ పాపంపల్లి రామాంజనేయులు ఆధ్వర్యంలో శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. వైద్య విశ్వవిద్యాలయం పేరును కొనసాగించాలని టీడీపీ నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరువూరులో నాలుగో రోజుకు చేరిన టీడీపీ నేతల రిలే నిరాహార దీక్ష

● సంఘీభావం తెలిపిన శావల దేవదత్



తిరువూరు: హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని తిరువూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ శావల దేవదత్ వ్యాఖ్యానించారు. తిరువూరు టౌన్ బోసుబొమ్మ సెంటర్ నందు స్థానికుల ముస్లీం మైనార్టీల ఆధ్వర్యంలో 4వ రోజు చేపట్టిన రిలే నిరసన దీక్షకు ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశాఖ పశ్చిమలో టీడీపీ శ్రేణుల రిలేనిరాహార దీక్ష



విశాఖ: ఎన్టీఆర్ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో టీడీపీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే గణబాబు ఆధ్వర్యంలో శ్రేణులు రిలేనిరాహార దీక్ష చేపట్టారు. ఎన్టీఆర్ పేరు కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం జగన్‌ది తుగ్లక్ నిర్ణయం : మాజీ ఎంపీ కొనకళ్ల

● గన్నవరంలో ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు రిలేనిరాహార దీక్ష



గన్నవరం: ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చుతూ జగన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ గన్నవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు చేపట్టిన నిరసన దీక్షకు పలువురు నేతలు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మచిలీపట్నం మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ... సీఎం జగన్ తుగ్లక్ చర్యలు తీసుకుంటున్నారని, వాటిని అడ్డుకొని తీరుతామని స్పష్టం చేశారు. ఎన్‌టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు చేయడం జగన్ నిరంకుసత్వానికి పరాకాష్ట అన్నారు. 25 ఏళ్ళుగా కొనుసాగుతున్న పేరును... ఇప్పుడు ఎందుకు మార్చాల్సివస్తుందో చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్ కొత్త సాంప్రదాయాలకు శ్రీకారం చుడుతున్నారని, ఎన్టీఆర్ జోలికి వస్తే జగన్ ఇంటికే పరిమితమవుతారని హెచ్చరించారు. హెల్త్ యూనివర్సిటీ పేరు తొలగించి తన పతనాన్ని తానే ప్రారంభించుకున్నారన్నారు. ఎన్టీఆర్ సేవలు ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని, ఎంతమంది ముఖ్యమంత్రులు మారినా పేరుమార్పు అనేది జరగలేదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వైద్య రంగానికి ప్రత్యేక గుర్తింపు తేవాలన్న ఆలోచనలో భాగంగానే హెల్త్ యూనివర్సిటీని ఎన్టీఆర్ నెలకొల్పారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ పేరు కొనసాగించాలి : గౌరుచరితరెడ్డి

● పాణ్యంలో టీడీపీ శ్రేణుల నిరాహార దీక్ష



పాణ్యం: హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గౌరుచరితరెడ్డి పేర్కొన్నారు. ఎన్టీఆర్ పేరు కొనసాగించాలని టీడీపీ శ్రేణులు చేపట్టిన రిలే నిరాహార దీక్షకు ఆమె సంఘీభావం తెలిపారు. జగన్‌రెడ్డి కుట్రపూరితంగానే ఎన్టీఆర్ పేరు తొలగించిందని, ప్రాంతాల మధ్య, వ్యక్తుల రాజకీయ చిచ్చు పెట్టేందుకే జగన్‌రెడ్డి ఇటువంటి నిర్ణయం తీసుకున్నారని, ప్రభుత్వం విడుదల చేసిన జీవోను దగ్ధం చేశారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలామాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి, టీడీపీ నాయకులు, శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ పేరు తొలగించడం కుట్ర పూరితం

● జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణుల నిరాహార దీక్ష



జగ్గంపేట: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మరియు జగ్గంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ పిలుపు మేరకు జగ్గంపేట మండల టిడిపి ఆధ్వర్యంలో స్థానిక ట్రావెల్స్ బంగ్లా వద్ద ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పేరును కుట్రపూరితంగా తొలగించడాన్ని నిరసిస్తూ జగ్గంపేట మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష ప్రారంభించారు. నిరసన దీక్షలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతులనెహ్రూ పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి అంజలి ఘటించి అనంతరం దీక్షలో పాల్గొన్న వారందరికీ నల్ల కండువాలు కప్పి రిలే నిరాహార దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఒక నిబద్ధతో ప్రతి ఒక్కరూ ఈ నిరసన రిలేనిరాహార దీక్ష చేసి ప్రభుత్వానికి కళ్ళ తెరిపించాలని ప్రజలకు ఈ దుచ్ఛర్యను తెలిసే వరకు పోరాడాలని తెలుగుజాతి ముద్దుబిడ్డ అన్న నందమూరి తారక రామారావు పేరు ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం కొనసాగించే వరకు వివిధ రూపాల్లో పోరాటాలు చేయటం జరుగు 0తుందన్నారు. 1986లో ఎన్టీఆర్ యూనివర్సిటీని స్థాపిస్తే... 1998లో ఎన్టీఆర్ యూనివర్సిటీగా పేరు మార్చడం జరిగిందన్నారు. ఎంతో మంది ముఖ్యమంత్రులు ఈ రాష్ట్రంలో పనిచేసినా ఇప్పటి వరకు ఎన్టీఆర్ పేరు తొలగించలేదన్నారు. తన స్వార్థ ప్రయోజనాలకు యూనివర్సిటీ పేరును మార్చాలను కోవటం అవివేకమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్.వి.ఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, టౌన్ టిడిపి అధ్యక్షులు పాండ్రంగి రాంబాబు, జీను మణిబాబు, మంతెన నీలాద్రి రాజు, కొత్త కొండబాబు, వెలిశెట్టి శ్రీనివాసరావు, కుదపవాసు, రేఖ బుల్లి రాజు, కమ్మిల వెంకటేశ్వరరావు, పీలా మహేష్, సాంబత్తుల చంద్రశేఖర్, ఎండి కాజా, నాండ్ర చిరంజీవి, నేదూరి గణేష్, నకిరెడ్డి సూర్యవతి, జ్యోతుల సత్యమూర్తి, కృష్ణంరాజు, కురుమళ నాగేశ్వరరావు, ఎస్‌వి ప్రసాద్, పుర్రె వీరబాబు, వేగి రామకృష్ణ, ఆకుమర్తి గణేష్, దాపర్తి సీతారామయ్య, కోనేటి వెంకటేశ్వరరావు, రీసు రమణ తదితరులు పాల్గొన్నారు.

# వేగుళ్ల జోగేశ్వరరావు ఆధ్వర్యంలో నిరాహార దీక్ష

**● మండపేటలో టీడీపీ శ్రేణుల ఆందోళన**



మండపేట: ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పును వ్యతిరేకిస్తూ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ వేగుళ్ల జోగేశ్వరరావు ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు నిరసన దీక్ష చేపట్టారు. గురువారం మండపేట పట్టణంలో స్థానిక ఎన్టీఆర్ సెంటర్ వద్ద శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తూ ప్రభుత్వం విడుదల చేసిన జీవోలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన జోగేశ్వరరావు ఎన్టీఆర్ పేరు కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# భీమవరంలో తోట సీతారామలక్ష్మి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష

**● ఎన్టీఆర్ పేరు మార్పుపై మండిపాటు**



భీమవరం: ఎన్టీఆర్ పేరు మార్పును నిరసిస్తూ భీమవరంలో టీడీపీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణంలోని స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ నేతలు రిలేనిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ తోట సీతారామలక్ష్మి సంఘీభావం తెలిపారు. అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరుమార్పుపై రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షశిబిరాల వద్ద స్థానిక ప్రజల మద్దతు లభిస్తుందని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు ఈచర్యను వ్యతిరేకిస్తున్నారని అన్నారు. భీమవరం రిలేనిరాహార దీక్షాశిబిరంవద్ద స్థానిక ప్రజల నుండి సంతకాల సేకరణ చేస్తున్నామని, 500 పోస్టుకార్డులు ద్వారా ఆంధ్రప్రదేశ్ గవర్నర్, యుజిసి, కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రికి ఎన్టీఆర్ పేరును హెల్త్ యూనివర్సిటీకి కొనసాగించాలని కోరుతూ పోస్ట్ చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో పట్టణ కన్వీనర్ వేండ్ర శ్రీనివాస్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు మామిడిశెట్టి ప్రసాద్, జిల్లా అధికా ప్రతినిధి వీరవల్లి చంద్రశేఖర్, వీరవాసరం మండల అధ్యక్షులు కార్యదర్శులు కొల్లేపర శ్రీనివాస్, విరవల్లి శ్రీనివాస్, భీమవరం మండల అధ్యక్ష కార్యదర్శులు రేవు వెంకన్న, కొరు పుధ్వీశంకర్, జిల్లా వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి చల్లబోయిన గోవింద్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు సయ్యద్ నసీమా బేగం, పట్టణ మహిళా అధ్యక్షురాలు ఎండి షబీనా, తెలుగుయువత నియోజకవర్గ అధ్యక్షుడు కముజు హరిబాబు, జిల్లా రైతు ప్రధాన కార్యదర్శి తమ్మినిడి నాగేశ్వరరావు, నాయకులు మైలాబత్తుల ఐజాక్ బాబు, ఘంటా త్రిమూర్తులు, ముద్దుల రాము, కడలి నెహ్రూ, మైగపుల నాగభూషణంనాయుడు, కడలి వాసు, ఆకుల బాలరాజు, యారకరాజు, గోపాలకృష్ణరాజు, పంపన సుధాకర్, వీరవల్లి గణేష్, మేక సుబ్బారావు, పాల రామచంద్రుడు, ఆదిరెడ్డి గంగారావు, బొల్లంపల్లి ప్రసాద్, కుక్కల సత్యనారాయణ, మామిడిశెట్టి సత్యనారాయణ రెడ్డి, సుబ్రమణ్యం, వాసంశెట్టి మధు, కడలి రామకృష్ణ, కాండ్రేగుల సంజీవరావు, పోతురాజు శ్రీనివాసు, కురెళ్ళ సత్యనారాయణ, పామర్తి వెంకటరామయ్య, గునుపూటి తిరుపాల్, పాల శ్రీరామదాసు, పాల రామకృష్ణ వేమవరపు, శ్రీనివాస్ భీమవరపు పెద్దిరాజు, నేదునూరి గంగాధర్, కొండ్రు శ్రీనివాస్, మరపట్ల శ్యాంబాబు, మిర్తిపాటి గున్నేశ్వరరావు, నల్లం గంగాధర్, ముద్దుల మూర్తి ములుగుర్తి శ్రీనివాస్, భూపతిరాజు, బుజ్జిరాజు, వజ్జిపర్తి గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# తునిలో యనమల కృష్ణుడు నిరాహార దీక్ష

**● హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించాలని డిమాండ్**



తుని: ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు తక్షణమే తిరిగి నియమించాలని డిమాండ్ చేస్తూ తునిలో యనయమల కృష్ణుడు ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. హెల్త్ యూనివర్సిటీ పేరు కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిర్మించలేని వాడికి తొలగించే హక్కు లేదు

**● ఎన్టీఆర్ పేరు కొనసాగించాల్సిందే : పీలా గోవింద సత్యనారాయణ**



అనకాపల్లి: నిర్మించలేని వాడికి తొలగించే హక్కు లేదని, ఎన్టీఆర్ పేరును యూనివర్సిటీకి కొనసాగించాలంటూ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పీలా గోవింద సత్యనారాయణ డిమాండ్ చేశారు. గురువారం కశింకోట మండలం, కశింకోట మేజర్ పంచాయతీలోని నందమూరి తారకరామారావు - బసవతారకం విగ్రహం నందు జరిగిన రెండోవ రిలే నిరాహార దీక్షలో ఆయన పాల్గొన్నారు. అనంతరం పుణ్య దంపతుల విగ్రహాలకు పాలాభిషేకం నిర్వహించారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా 16 మెడికల్ కళాశాలలు నిర్మిస్తామంటూ జగన్‌రెడ్డి గొప్పగా ప్రచారం చేసుకున్నాడని, కానీ ఇంత వరకు ఒక్క మెడికల్ కాలేజీకి కూడా శంకుస్థాపన చేయలేదన్నారు. ఎన్టీఆర్ పేరు మార్చుతూ తీసుకున్న నిర్ణయాన్ని ఖండిస్తున్నామని ఎన్టీఆర్ పేరు కొనసాగించే వరకు తాము పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ పేరు తొలగించడం దుర్మార్గం

**● పొదిలిలో టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష**



పొదిలి: ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీని ఈ రాష్ట్ర ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తూ వైయస్సార్ హెల్త్ యూనివర్సిటీగా పేరు మార్చడంపై పొదిలి పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం ఎదుట తెలుగుదేశం శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో పొదిలి పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, మండల పార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు కాటూరి పెద్ద బాబు, మాజీ పొదిలి సర్పంచ్ కాటూరి చిన్నబాబు, తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి ఎర్రంరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా, జిల్లా తెలుగు మహిళ షేక్ షెహనాజ్, పట్టణ ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీనివాసులు, మండల తెలుగు యువత అధ్యక్షులు పోపూరి నరేష్, మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ మస్తాన్ వలి, పట్టణ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ మౌలాలి, ఎస్సీ నాయకులు జ్యోతి మల్లికార్జున, ఠాగూర్, తెలుగుదేశం నాయకులు కల్లూరి సోమయ్య, గోగినేని వెంకట్రావు, పుట్టా ఏడుకొండలు, మాగులూరి కృష్ణ, ముల్లా ఖయ్యూమ్, సందాని, ఐటీడీపీ కాలేషా, కాటం వెంకటేశ్వరారెడ్డి, తెలుగు మహిళ షేక్ మెహరున్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిని గెలిపించాలి



జమ్మలమడుగు: రాబోయే పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జమ్మలమడుగు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ దేవగుడి భూపేష్‌రెడ్డి శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం జమ్మలమడుగులోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. 2019లోగా డిగ్రీ, బీటెక్, డిప్లొమా పూర్తి చేసిన విద్యార్థులు పట్టభద్రుల ఎన్నికల్లో ఓటు వేసే అవకాశం ఉందని, విద్యార్థులు వెంటనే తమ ఓటును నమోదు చేయించుకోవాలని ఆయన కోరారు. ఫారం 18, డిగ్రీ ప్రొవిజనల్ సర్టిఫికెట్ (అటెస్ట్), ఆధార్ కార్డు, ఓటర్ కార్డు, పాస్ పోర్ట్ సైజు ఫోటోతో కూడిన దరఖాస్తు పత్రాలను ఆర్.డీ.ఓకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, మాజీ జడ్పీటీసీ పోరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొండయ్య యాదవ్, పార్టీ మండల అధ్యక్షులు మోహన్‌రెడ్డి, కడప రైతు విభాగం ప్రధాన కార్యదర్శి పొన్నాతోట మల్లికార్జున, గోరిగనూరు లక్ష్మీనారాయణ రెడ్డి, దన్నవడా పాపిరెడ్డి, మైనారిటీ నాయకులు రఫీ, మున్నా, సయ్యద్, మహబూబ్ బాషా యస్సి నాయకులు మద్దిలేటి, ఫిలిపిస్, నెల్సన్, చెన్నయ్య, గోరిగనూరు సుధీర్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, ఐయల్ చిన్నా, బ్రహ్మం, శ్రీనివాసులు, బాలరాజు, పెద్దన పాడు శ్రీను, మోహన్ రెడ్డి, రాజారెడ్డి, సుబ్బారాయుడు, పొన్నచంద్ర, మహబూబ్ బాషా, పాలూరు సుధీర్ రెడ్డి, లక్ష్మమయ్య యాదవ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# వర్సిటీ పేరు మార్చడం చరిత్రలో ఎన్నడూ లేదు

జగ్గయ్యపేట: ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పేరును తొలగించడాన్ని నిరసిస్తూ జగ్గయ్యపేటలో టీడీపీ శ్రేణులు ఆందోళన నిర్వహించారు. ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పేరును కుట్రపూరితంగా తొలగించడాన్ని నిరసిస్తూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు గురువారం ఉదయం వత్సవాయి మండలం వత్సవాయి గ్రామంలో ఏర్పాటు చేసిన దీక్ష శిబిరంలో తెలుగుదేశం పార్టీ నేతలతో కలిసి శ్రీరాం తాతయ్య రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు మాజీ మంత్రి నెట్టెం రఘురాం సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... 1986లో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీని స్థాపించారని, 1998లో చంద్రబాబు నాయుడు హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు పెట్టి గౌరవించారని తెలిపారు. ఒక యూనివర్సిటీకి పేరు పెట్టిన తర్వాత దేశ చరిత్రలో, రాష్ట్ర చరిత్రలో పేరు మార్చడం ఎక్కడా జరగలేదన్నారు. తెలుగు వైభవ ప్రతీక ఎన్టీఆర్‌ను జగన్మోహన్‌రెడ్డి అవమానపరచడం ద్వారా జగన్మోహన్ రెడ్డి చరిత్రలో చరిత్రహీనుడిగా మిగిలిపోతాడన్నారు. చారిత్రక పురుషుల్ని అవమానిస్తూ



రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వడ్లమూడి రాంబాబు, నెల్లూరి శ్రీను, పెంటేల శ్రీనివాసరావు, బొల్లా వెంకటేశ్వరరావు, ఆవుల రామారావు, చావా నాగేశ్వరరావు, ఏపూరి నాగ శ్రీను, కిలారు సూర్యనారాయణ, పెంటేల శ్రీను,షేక్ సైద, లావూరి వెంకటేశ్వరరావు, కట్టా నవీన్, మన్నేపల్లి నరసింహారావు, కనతాల రామకృష్ణ, కనతాల పెద్ద నారాయణలు దీక్షలో కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వర్సిటీ పేరు మార్పుపై ప్రత్తిపాడులో ప్రజాభిప్రాయ సేకరణ



ప్రత్తిపాడు: ఎన్టీఆర్ పేరు మార్పును వ్యతిరేకిస్తూ ప్రత్తిపాడు మండలం ఏలేశ్వరంలో టీడీపీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేశారు. వరుపుల రాజా పిలుపు మేరకు మూడో రోజు నిరసన దీక్ష చేపట్టారు. ఈ మేరకు ప్రజాభిప్రాయాన్ని కోరుతూ సంతకాల సేకరణ చేపట్టారు. వర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సూతి బూరయ్య, రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వహక కార్యదర్శి జ్యోతుల పెదబాబు, మండల తెలుగు యువత అధ్యక్షులు పెంటకోట శ్రీధర్, మాజీ ఎంపిటిసిలు కర్రి సుబ్బారావు, మైరాల కనకరావు, సింబోతుల బాబూరావు, సర్పంచ్ బాజంకి కన్నారావు, ఓలుపల్లి శ్రీకాంత్, బాజంకి పెద్ద, బుచ్చిరాజు, బూర్ల బాసు, గునిపూడి కొండబాబు, చల్లా రాజారావు, పలివేల శ్రీనివాస్, పెంటరాజు, జిగటాపు సూరిబాబు, సంఘన ప్రభోజి,తోట వెంకటేశ్వరరావు, నీలి సురేష్, బచ్చుల శివ, బీశెట్టి మంగ, కర్రి సూర్య ప్రకాశరావు, బోరా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రూ.400 కోట్ల వర్సిటీ సొమ్ము దోపిడి చేసిన జగన్‌రెడ్డి

- హెల్త్ వర్సిటీకి ఎన్టీఆర్ పేరు మార్చడం నీచమైన చర్య : జీవీ ఆంజనేయులు



పల్నాడు: హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చి జగన్ నీచమైన చర్యకు దిగారని, వర్సిటీ సొమ్ము రూ.400 కోట్లు జగన్‌రెడ్డి దోచుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు మార్పుకు నిరసనగా వినుకొండ పట్టణ టీడీపీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టారు. కడప జిల్లాకు వైఎస్ఆర్ పేరు పెడితే దాన్ని టీడీపీ తొలగించలేదని, మహనీయులను గౌరవించుకునే సంస్కృతి జగన్‌రెడ్డికి లేదని విమర్శించారు. హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు పెడితే ఆ పేరు తొలగించడానికి ఏం నైతిక హక్కు ఉందన్నారు. వైసిపి ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసుకున్న మెడికల్ కాలేజీలకు వైయస్సార్ పేరు పెట్టుకోవచ్చు కదా అని హితవు పలికారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి జగన్మోహన్‌రెడ్డి ఇటువంటి తప్పుడు నిర్ణయాలు తీసుకోవడం దుర్మార్గమన్నారు. 400 కోట్ల యూనివర్సిటీ సొమ్మును పక్కదారి పట్టించి దోచుకున్నారని, హెల్త్ గురించి తెలియని ఆమె హెల్త్ మినిస్టరనీ, డాక్టర్ కాబట్టి ఆయన పేరు పెడుతున్నామని అర్థం లేకుండా మంత్రి మాట్లాడడం హేయమన్నారు. హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు మార్పు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. జగన్ రెడ్డి ప్రభుత్వం ఇటువంటి అనుచిత నిర్ణయాలు తీసుకుంటే టిడిపి ప్రజా పోరాటం ద్వారా బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కోవూరులో టీడీపీ శ్రేణుల నిరాహార దీక్ష



కోవూరు: విజయవాడలోని హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ కోవూరులో టీడీపీ శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే పొలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి దీక్ష చేస్తున్నవారికి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ పేరు తొలగింపు చారిత్రక తప్పిదం



- గుంటూరులో ప్రజా బ్యాలెట్ నిర్వహించిన తెలుగుయువత

గుంటూరు: విజయవాడలోని హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరును తొలగించి జగన్‌రెడ్డి చారిత్రక తప్పిదం చేశారని టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ పేరు మార్పు నిర్ణయం ప్రజామోదయోగ్యం కాదని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. హెల్త్ యూనివర్సిటీ పేరు తొలగించడంపై జిల్లా తెలుగుయువత ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టింది. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రజాబ్యాలెట్‌లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా వర్ల రామయ్య, మాజీ మంత్రులు నక్కా ఆనందబాబు, ఆలపాటి రాజేంద్రప్రసాద్, మాజీ ఎమ్మెల్యేలు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, గుంటూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్, అర్బన్ టిడిపి అధ్యక్షులు డేగల ప్రభాకర్, పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర, తూర్పు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మొహమ్మద్ నసీర్ తదితరులు ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఓటు వేశారు. అనంతరం జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూ... కేవలం సంఖ్యా బలంతోనే జగన్‌రెడ్డి ఎన్టీఆర్ పేరు మార్పుచేస్తూ అసెంబ్లీలో బిల్లు పెట్టారని, ఆంధ్రుల అరాధ్యదైవం ఎన్టీఆర్ మార్పును వైసీపీ నేతలే హర్షించడం లేదన్నారు. ఈ విషయంలో ప్రజల స్పందన ప్రభుత్వానికి తెలియజేయాలనే ఉద్దేశంతోనే తాము ప్రజా బ్యాలెట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మెడికల్ కాలేజీలో ఏర్పాటు చేసిన ప్రజా బ్యాలెట్‌కు విద్యార్థుల నుంచి మంచి స్పందన లభించిందని, అనేక మంది విద్యార్థులు ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఓటు వేశారని సాయికృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దిరాల మ్యాని, రాష్ట్ర టిడిపి కార్యనిర్వహణ కార్యదర్శి మన్నవ మోహన్ కృష్ణ, బిసి నాయకులు డాక్టర్ నిమ్మల శేషయ్య,జిల్లా తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి షేక్ రిజ్వానా, జిల్లా డాక్టర్ల సెల్ అధ్యక్షులు డాక్టర్ పాతూరి కిరణ్ ,మైనారిటీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ ఘని,లీగల్ సెల్ అధ్యక్షులు చుక్కపల్లి రమేష్, ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్,క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు ఖారంగి అనిల్ కుమార్, బి.సి సెల్ అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్, రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్,రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు మారం కిశోర్,కొండలు, కార్పొరేటర్లు ఇరంటి వరప్రసాద్, పోతురాజు సమత, నుకావరపు బాలాజీ, అశోక్, ముత్తినేని రాజేష్, చంద్రశేఖర్, ఘంటా పెద్దబ్బాయి, తులసి మౌనిక, అరుణ్, దాసరిరమణ,చింతకాయల రామారావు, షాహిద్‌బాబు, గుడిపల్లి వాణి, పూమిల, హారిక, తెలుగుయువత గుంటూరు జిల్లా కమిటి సభ్యులు షేక్ షుకూర్, సింగు గోపి, తప్పెట్ల ప్రేమ్ చంద్, చెరుకుపల్లి నాగరాజు, మొహమ్మద్ సీఫ్, మన్నెం శ్రీనివాస్‌రావు, ఈదర త్రినాద్, చేబ్రోలు కిరణ్, షేక్ అఫ్రోజ్, ఘంటా సాంబ, ఎస్డీ జిలాని, కొమ్ము నరేష్, దొడ్ల రాజేష్, బుల్లా కుమార్ బాబు, ఐటీడీపి నాయకులు పంచుమర్తి శేషు, బేతమల మని, బండి శివకేశవ్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యానికి ప్రత్యేక యూనివర్సిటీ నెలకొల్పిన వ్యక్తి ఎన్టీఆర్



నెల్లూరు: వైద్యానికి ప్రత్యేక యూనివర్సిటీ నెలకొల్పిన వ్యక్తి ఎన్టీఆర్ అని, అలాంటి మహనీయుడి స్ఫూర్తిని కొనసాగిస్తూ నాడు చంద్రబాబు ప్రభుత్వం వర్సిటీకి ఎన్టీఆర్ పేరు పెట్టారని నెల్లూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి, టీడీపీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు డా॥ జెడ్ శివప్రసాద్ వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం ఏర్పాటులో ఎన్టీఆర్ కృషి ఎనలేనిదన్నారు. కానీ వర్సిటీకి ఏమాత్రం సంబంధం లేని వైఎస్ఆర్ పేరును విద్యాలయానికి పెట్టడం సమజసం కాదన్నారు. వర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించాలని డిమాండ్ చేస్తూ నెల్లూరు బస్టాండ్ వద్ద రూరల్ నియోజకవర్గ టీడీపీ నేతలు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల నేపథ్యంలో ఆయన కీర్తి ప్రతిష్టలు దెబ్బతినే విధంగా వర్సిటీ పేరు తొలగిస్తూ నిర్ణయం తీసుకోవడం దారుణమన్నారు. టీడీపీ అధికారంలోకి ఉన్న సమయంలో ఏనాడు వైఎస్ఆర్ పేరును తొలగించలేదని, మహనీయుల గుర్తుగా పెట్టిన పేర్లు తొలగించడం దారుణమన్నారు. రాజకీయ లబ్ది కోసమే నేడు జగన్‌రెడ్డి ఈ నీచానికి పాల్పడ్డారని అన్నారు. ఇప్పటికైనా జగన్మోహన్‌రెడ్డి చేసిన తప్పును తెలుసుకొని ఎన్టీఆర్ పేరు కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య, రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి, తాళ్ళపాక అనురాధ, దొడ్డపనేని రాజా నాయుడు, సాబీర్ ఖాన్, కప్పిర శ్రీనివాసులు, తడకపల్లి సుధా, పెంచల్ నాయుడు, రేవతి, వనజా రెడ్డి, మాతంగి కృష్ణా, డాక్టర్ ఊరందూరు సురేంద్ర బాబు, పనబాక భూలక్ష్మీ, కంటే వెంకట సాయి బాబా, ఈదర శ్రీనివాసులు, నన్నే సాహెబ్, కొమరి విజయ, ఉయ్యాల రవీంద్ర, మిర్చి రవి, జగన్ మోహన్, సుబ్బరాజు, రసూల్, పెంచలయ్య, భాస్కర్, బుజ్జమ్మ, ప్రమీల, సుబ్బన్న, సత్తార్, అశోక్, సాజీద్, మారుతి, నెల్లూరు మురళి, కాపా భాస్కర్, సుబ్రహ్మణ్యం, అంబటి మణికంఠ, బమ్మిడి మణికంఠ, రూపక్, సునీల్, ఇజ్రాయేల్, పద్మావతి, తోటా సునీల్, దారా మల్లీ, వల్లెరు బాల సిద్దయ్య, రబ్బానీ, నవీన్, కొండల రావు, మౌనిక, నర్మదా, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

# నిర్మించలేని వాడికి పేరు తొలగించే హక్కు ఎక్కడది?

- కాకినాడలో వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణుల నిరసన



కాకినాడ: నిర్మించలేని వాడికి తొలగొంచే హక్కు లేదని గత ప్రభుత్వాలు నిర్మించిన వాటిని కూల్చడం తప్ప తప్ప జగన్ రెడ్డికి కొత్తగా నిర్మించడం చేతకాదని కాకినాడ సిటీ మాజీ శాసన సభ్యులు వనమాడి కొండబాబు విమర్శించారు. ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయం పేరు మార్పుకు నిరసనగా కాకినాడ సిటీ మాజీ శాననసభ్యులు వనవాడి కొండబాబు తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు రిలే నిరాహారదీక్షా కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం దీక్షా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో జగన్ తీసుకున్న ప్రతి నిర్ణయం అస్తవ్యస్తంగా ఉందని, ఒక్క మెడికల్ కాలేజి కూడా స్థాపించిన లేని జగన్ రెడ్డి ప్రభుత్వానికి, ఎన్టీఆర్ వైద్య విశ్వ విద్యాలయానికి పేరు మార్చే నైతిక హక్కు లేదని, ఎన్టీఆర్ పేరు మార్చడమే కాకుండా జగన్ రెడ్డి తన మంత్రుల చేత ఎన్టీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయిస్తున్నారని అన్నారు. అధికారాన్ని అడ్డుకుపెట్టుకుని కొడుక్కి లక్షల కోట్ల ఆస్తులు దోచిపెట్టిన వైఎస్ఆర్‌కు, ఎన్టీఆర్‌కు పోలిక లేదన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, గదుల సాయిబాబా, ఎం.డీ అన్సర్, బచ్చు శేఖర్, మెంటూరావు, దండు ప్రోలు నాగబాబు, ప్రతాప్ కుమార్, వి.ఎస్.ఎన్. రాజు, సుంకవిల్లి దొరబాబు, కె. శ్రీనువాసు, బండి నాగేంద్ర, చిక్కాల సత్యవతి, ఆయేషా, కొళ్ళ కుమారి, మీసాల సునీత, పిర్ల లక్ష్మీ ప్రసన్న, రిక్కా లక్ష్మి, ధ్దుడా పావని, చింతలపూడి రవి కుమార్, ఖాదర్ ఖాన్, అరటికట్ల రాంబాబు, రెడ్డనం సత్తిబాబు, గుజ్జు బాబు, సీకోటి అప్పలకొండ, అమలకంటి బలరామ్, బంగారు సత్యనారాయణ, సయ్యద్ అలీ, చొక్కా గిరి, నల్లూరి శ్రీనివాసరావు, నీల కాయలు సన్నీ, ఎరిపిల్లి రాము, లిఖితపూడి శ్రీధర్, సాదే సత్తిబాబు, గుమ్మల్ల చిన్న, పాలిక నాని, మేడిశెట్టి చినీ, కశింకోట చంద్రశేఖర్, బొల్లోజు ఉమా, పెమ్మడి సూరిబాబు, తాడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కలమట వెంకటరమణమూర్తి ఆధ్వర్యంలో నిరాహార దీక్ష

పాతపట్నం: ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు కుట్రపూరితమని పాతపట్నం నియోజకవర్గ టీడీపీ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణంలో నిర్వహించిన రిలే నిరాహార దీక్షలో 2వ రోజు మెలియాపుట్టి మండల నాయకులు, పాతపట్నం నియోజకవర్గ పరిశీలుకులు, కరణం శివరామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి పాల్గొన్నారు.

# వర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించాలి : తంగిరాల సౌమ్య



నందిగామ టౌన్: ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరుని తొలగించడాన్ని నిరసిస్తూ రెండవ రోజు నందిగామలో టీడీపీ శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. నందిగామ పట్టణ రైతుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చేపట్టిన దీక్షకు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఎన్టీఆర్ పేరు వర్సిటీకి కొనసాగించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాలెంపాటి సాంబశివరావు, రంగిశెట్టి హుస్సేన్‌రావు, కామా బాబురావు, దామాల రవి, మనబోతుల శ్రీనివాసరావు, కనపర్తి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ పేరు తొలగించడం దుర్మార్గం : వై.వీ ఆంజనేయులు

● సత్తెనపల్లిలో టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష

సత్తెనపల్లి: ఎన్టీఆర్ పేరు హెల్త్ యూనివర్సిటీకి తొలగించడాన్ని నిరసిస్తూ సత్తెనపల్లి నియోజకవర్గం రాజుపాలెంలో టీడీపీ నాయకులు వై.వీ ఆంజనేయులు ఆధ్వర్యంలో శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఎన్టీఆర్ పేరు కొనసాగించేలా ప్రభుత్వంపై ఉత్తిడి తీసుకొస్తామని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నాడు ఎన్టీఆర్ పేరును హెల్త్ యూనివర్సిటీకి నియమించడం జరిగిందని, కానీ వర్సిటీతో ఏమాత్రం సబంధం లేని వైఎస్ పేరును జగన్ వర్సిటీకి నియమిస్తూ జీవో ఇవ్వడం దుర్మార్గమన్నారు. ఉన్న పేరు తొలగించి కొత్త పేరు పెట్టడం దేశంలో ఎక్కడా జరగలేదని, జగన్‌రెడ్డి తన చేతగానీ తనాన్ని కప్పిపుచ్చుకోవడం కోసం ఈ విధంగా తప్పుపై తప్పులు చేస్తున్నారని అన్నారు. ఎన్టీఆర్ యూనివర్సిటీ పేరు మార్పును వెంటనే వెనక్కు తీసుకోవాలని వై.వీ ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి




వెన్న సాంబశివరెడ్డి, పల్లపాటి పెద్దిరాజు, తెలుగు యువత నాయకులు షేక్ అల్లాబక్షు, చల్లా శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ నాయకులు శనగపూల నరసింహారావు, గద్దిపట్టి ఏసురాజు, దుట్ట అప్పారావు, కనదం వెంకట్రావు, బాణావతి గోవింద నాయక్, దొండపాటి నరేష్, సులగా వెంకట్రావు, కస్తూరి సుబ్బారావు, చిలక రామయ్య, గంగవరపు రామలక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల రక్తం తాగడమే పనిగా పెట్టుకున్న జగన్‌రెడ్డి

● వినుకొండలో టీడీపీ శ్రేణుల బాదుడే బాదుడు



వినుకొండ: జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పడిననాటి నుండి ప్రజల రక్తం తాగడమే పనిగా పెట్టుకుందని, విద్యుత్ చార్జీలు ఏడు సార్లు పెంచి బీద ప్రజలను సంక్షేమ పథకాలకు దూరం చేస్తున్నారని నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం బొల్లాపల్లి మండలం అయ్యన్నపాలెం గ్రామపంచాయతీలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వైసీపీ పాలనలో ప్రజా వ్యతిరేక విధనాలు ఏవిధంగా చెపడుతుందో తెలియజేస్తూ ప్రత్యేకంగా రూపొందించిన కరపత్రాన్ని ఇంటింటికీ పంపిణీ చేశారు. పప్పు,ఉప్పు,నూనె ధరలు ఆకాశాన్ని అంటుతుండడంతో బీదప్రజలు పట్టెడన్నం కడుపునిండా తినలేని దైన స్థితికి ఈ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. చెత్తపై పన్ను విధించడం దారుణమని చెత్త పన్ను రద్దుచేసే వరకు తెలుగుదేశం పార్టీ పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నొప్పించే పాలకులను దించేయండి: రమేష్‌కుమార్‌రెడ్డి

రాయచోటి: ప్రజలపై పన్నుల రూపంలో వైసిపి పాలన ప్రజలపై అధిక భారాన్ని మోపే నొప్పించే ప్రభుత్వాన్ని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో దించేయాలని రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ రెడ్డప్పగారి రమేష్‌కుమార్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. రాయచోటి మండలం గోర్లందిడు పంచాయతీలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జగన్‌రెడ్డి పాలనలో సామాన్యుడు బతికే పరిస్థితి లేదని, నిత్యం ప్రజలపై భారాలు మోపి దోచుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ పేరు కొనసాగించాలి

● పాడేరులో గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష



పాడేరు: ఎన్టీఆర్ పేరు హెల్త్ యూనివర్సిటీకి తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పాడేరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరీ రెండవ రోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఎన్టీఆర్ పేరు వర్సిటీకి కొనసాగించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి పాలనలో సామాన్యులు బతికే పరిస్థితి లేదు

● మదనపల్లిలో టీడీపీ శ్రేణుల బాదుడే బాదుడు




మదనపల్లి: జగన్‌రెడ్డి పాలనలో సామాన్యులు బతికే పరిస్థితులు లేవని, నిత్యం ప్రజల్ని దోచుకోవడమే లక్ష్యంగా వైసీపీ పాలన సాగుతోందని మదనపల్లి టీడీపీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం మదనపల్లి నియోజకవర్గం కోళ్ల బైలు నందు నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు. పెరిగిన నిత్యావసర ధరలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్, ఇంటి పన్ను, చెత్త పన్ను అంటూ ప్రజల్ని పీక్కుతింటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు జగన్‌రెడ్డి ప్రభుత్వ అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను తెలియజేస్తూ రూపొందించిన కరపత్రాలను ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యువనాయకుడు దొమ్మలపాటి యశశ్వి రాజ్, మదనపల్లి మండల రూరల్ అధ్యక్షుడు దేవరింటి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# నందికొట్కూరులో టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష

నందికొట్కూరు: ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు కొనసాగించడంతో పాటు అన్నా క్యాంటీన్‌లను పునరరుద్ధరించాలని టీడీపీ శ్రేణులు పట్టణంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి మాజీ మండల అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి, మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా నియోజక వర్గం అధికార ప్రతినిధి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి పాల్గొన్నారు. ప్రభుత్వం నిరంకుశ ధోరణి విడనాడలని, మహానుభావుల పేర్లను స్మరించుకుంటూ వారి జ్ఞాపకార్థం పెట్టిన పేర్లు తొలగించడం దుర్మార్గమన్నారు. ఎన్టీఆర్ పేరును హెల్త్ యూనివర్సిటీకి కొనసాగించాలని డిమాండ్ చేశారు.

# స్వచ్ఛందంగా రోడ్డు బాగుచేసినందుకు టిడిపి నేతలపై కేసులు..

## మేము నాశనం చేస్తే, మీరు బాగు చేస్తారా అనేలా ఉంది జగన్ రెడ్డి తీరు

### రోడ్డుపై గోతులు పూడ్చారని..

#### టీడీపీ నాయకుడిపై కేసు



తాడినాడ బాబుకు నోటీసు జారీ చేస్తు
ఎస్ఐ మణికుమార్

కలిదిండి, సెప్టెంబరు 28: అది తాడినాడ-చిన తాడి నాడ ప్రధాన రహదారి.. గుంతలు పడి అధ్వానంగా తయారైంది. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వమూ పట్టించుకో వడం లేదు. ఈ నేపథ్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల పేరిట వసూలైన ప్రజా విరా ళాల్లో ఖర్చులుపోను మిగిలిన రూ.2.5 లక్షలతో ఉత్సవాల నిర్వాహకుడు, టీడీ
సీనియర్ నాయకుడు నంబూరి వెంకట రామరాజు (తాడినాడ బాబు) మూడ
కిలోమీటర్ల మేర రోడ్డుకి మరమ్మతులు చేయించారు. ఎవరైనా దీన్ని అభినంది
చాల్సిందే. కానీ.. ప్రభుత్వ పెద్దలకు ఇది కంటగింపుగా మారింది. ఆర్అండ్బీ
అధికారులను రంగంలోకి దింపి.. రోడ్డు మరమ్మతులు స్వచ్ఛందంగా చేం
... బాబుపై పోలీసులకు ఫిర్యాదు




సొరుకు బోటు షికారు షోకు!
400 మంది
రైతులకు షాకు!!
గుడ్ మార్నింగ్
మహా నటుడు
తన బోటు షికారు
కోసం చెరువు కబ్జా చేసి
2000 ఎకరాలను
బీడు చేసిన
వైసీపీ ఎమ్మెల్యే కేతిరెడ్డి
మహానటుడు!
• బోటు షికారు కోసం చెరువును కబ్జా చేసిన ఘనుడు
• 400 మంది రైతుల నోట్లో మన్ను
• తన సరదా కోసం 2వేల ఎకరాల ఆయకట్టును బీడుగా మార్చిన వైనం
• మాట వినలేదని దళిత కలెక్టర్ గంధం చంద్రుడును పంపించిన కేతిరెడ్డి
• గుడ్‌మార్నింగ్ ధర్మవరం పేరుతో కమలాసన్‌ను మించిన నటన
మాటవిననని దళిత కలెక్టర్‌కు
బదిలీ పనిష్మెంటు